ANDHRA BHOOMI Phone: Editorial — 74403 Office — 72244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం ** Regd. A-309

ఆంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్రా.)

సంపుటి 6 ; సంచిక 137 ★ సికింద్రాబాద్ 19-2-1966 శనివారం ★ 4 పేజీలు : 8 పైసలు

నాగా అజ్ఞాతోద్యమనాయకులతో ప్రధాని ఇందిర చర్చలు

సుహృద్భావ వాతావరణంలో సమావేశం జరిగినట్లు అధికారవర్గాల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

అజ్ఞాత నాగోద్యమం నాయకులతో ప్రధాని ఇందిరాగాంధీ నేడు సుమారు గంటసేపు ఇక్కడ చర్చలు జరిపారు.

ఇవి కేవలం ప్రాథమిక చర్చలనీ, వాగా నమస్యపై ఈ చర్చలు రేపు తిరిగి కొనసాగగలవని తెలుస్తున్నది.

నాగాప్రతినిధివర్గం నాయకుడు కుమాట్ సుభాయి చర్చల అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తమనిబేధాలను పరిష్కరించుకోడానికి శాంతియుత విధానాలనే అవలంబిస్తామని ప్రధానితో చెప్పినట్లు తెలిపారు.

"నేడు పెద్దగా చర్చలేమీ జరగలేదు వచ్చేచర్చలలో ముందు చర్చలు గైకొంటాము" అని ఆయన అన్నారు.

నాగా శాంతిసంఘం సభ్యులు శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్ బి. పి. చాలిహా, మైకెల్ స్కాట్ ఈ చర్చల సమయంలో హాజరై ఉన్నారు.

నాగా ప్రతినిధివర్గం సభ్యులు ఐదుగురుకూడా వేటిచర్చలలో పాల్గొన్నారు. కాని శ్రీమతి ఇందిరాగాంధీ సహాయకులెవ్వరూ లేకుండా ఒక్కరే చర్చలో పాల్గొన్నారు.

ఈ చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరగాయని అధికారవర్గాలవారు చెప్పారు.

నేటి ప్రాథమిక చర్చలు దాదాపుకాలేకుండా సమస్యా పరిష్కారానికి సంప్రదింపులు కొనసాగించడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించాయని అన్నారు.

నాగా ప్రతినిధులు కుమాట్ మళాయిని నాగాసముఖ్య ప్రభుత్వ ప్రధాన మంత్రి అని పిలుస్తున్నారు.

ప్రతినిధివర్గంలోని ఇతరసభ్యుల పేర్లు ఇవి: "నాగాజాతీయ మండలి ఉపాధ్యక్షుడు" శ్రీ ఇమ్‌శాంగ్ మెరెన్ ఆవో "విదేశాంగ కార్యదర్శి" ఇపాకోన్యు. "ప్రధాన మంత్రి" కార్యదర్శి ఎస్. ఆంగన్. శ్రీ చాలిహామో. నాగా సమస్యను పరిష్కరించాలన్న ఇందిరాగాంధీ సంకల్పంపట్ల సంతృప్తిని ప్రకటిస్తూ శ్రీ అంగన్ ఒక ప్రకటన చేశారు.

చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి.

విశేషాల పరిష్కారానికి మారిన దృక్పథం కనుగొనగలగాలని అజ్ఞాత నాగా నాయకులకు శ్రీమతి గాంధీ చెప్పారు. నాగా ప్రతినిధివర్గంయీ అభిప్రాయంతో ఏకీభవించినది.

శాల్యులవిరమణమళచ్చితంగాఅమలు పరచాలని ప్రస్తుతం జరుగుతున్నట్టు వంటి సంఘటనలు జరుగకుండా ఉభయ పక్షాలు గట్టి చర్యలు గైకొనాలని చర్చలలో ఉభయపక్షాలవారు ఉద్ఘాటించారు.

నాగా రాజకీయ శైదీల విడుదల సమస్యను పరిశీలించాలని శాంతి సంఘ సభ్యులు సూచించారు. దీనివల్ల ఉభయ వర్గాల మధ్య ఆవగాహన మరింత పెరుగగలదని. సుహృద్భావ వాతావరణం నెలకొనగలదని సమావేశానంతరం శాంతిసంఘం జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అజ్ఞాత నాగా ప్రతినిధివర్గం కూడా మరొక ప్రకటనను జారీ చేసినది.

చర్చలు విజయవంతమైనట్టు రెండు ప్రకటనలలోను పేర్కొన్నారు.

నాగా శాంతిసంఘం సభ్యులుమైకేల్ స్కాట్ ప్రార్థనతో సమావేశం ప్రారంభమైనది. అజ్ఞాత నాగాప్రతినిధివర్గాన్ని శ్రీ చాలిహా స్వాగతానికి పరిచయం చేశారు.

అస్సామ్ మెయిల్ ప్రమాదం పట్ల ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలకై ఇక్కడకువచ్చిన అజ్ఞాతోద్యమ నాగా నాయకులు, అస్సామ్‌మెయిల్ రైలుయిన్ ప్రమాదంపట్ల ఆందోళన ప్రకటించారని. అస్సామ్ ముఖ్యమంత్రి నాగా శాంతి సంఘం సభ్యులు శ్రీ బి.పి. చాలిహా చెప్పారు.

మెయిలు ప్రమాదానికి అజ్ఞాతనాగాల విధ్వంసకార్యకారణమనే అభిప్రాయాన్ని నాగా నాయకులు అంగీకరించడం లేదని. ప్రస్తుత సమయంలో ఇట్టి సంఘటన జరగడంపట్ల వారు ఆందోళన వ్యక్తపరిచారని అయన చెప్పారు.

బుధవారం జరిగిన యీ ప్రమాదంలో 37 మంది మరణించిన విషయం పాఠకులకు విదితమే.

జమ్మూలో తప్పిపోయిన విమానం కోసం తిరిగి అన్వేషణ ప్రారంభం

శ్రీనగర్, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

పీర్ పంజాల్ ప్రాంతంమీద వాతావరణం కాగుపడడంవల్ల భారత వైమానికదళం పాలిశాట్లర్లు నిన్న ఫోకర్ ఫ్రెండ్‌షిప్ విమానాన్ని అన్వేషించడం తిరిగి ప్రారంభించాయి. ఈ విమానం ఫిబ్రవరి 7వ తేదీ నుండి జాడ తెలియకుండా పోయింది. ఇందులో 37 మంది ఉన్నారు.

ఈ లోగా, కాశ్మీర్ ప్రభుత్వం 100 మంది పోలీసు అధికారులు, జవానులతో దమాల్ పోలీసుపారా వద్ద ఒక ప్రధాన శిబిరాన్ని ఏర్పాటు చేసింది ఇది కులామ్ తహసీల్ లో ఇక్కడికిసుమారు మైళ్ళదూరాన ఉంది. వాతావరణం కాగుపడగానే తప్పిపోయిన విమానం కోసం భూమి మీద అన్వేషణ ఇక్కడి నుంచి తిరిగి ప్రారంభిస్తారు.

శ్రీనగర్, జమ్మూ, న్యూఢిల్లీ విమానయానం నిన్న తిరిగి ప్రారంభమైంది. మొన్న వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల బినిహాల్ ప్రాంతాన్ని విమానందాటలేకపోయింది. అందువల్ల విమానయానం మొన్న ఒకరోజు నిలిపివేశారు.

భగవంతుడి బోనస్

తిరుపతి ఫిబ్రవరి 18 (యు.ఎన్ ఐ)

దేవుడికికూడా బోనస్ వచ్చినది. తిరుమల తిరుపతి దేవస్థానం విని యోగ దార్ల కోపరేటివ్ స్టోర్స్‌లో శ్రీ శ్రీ వేంకటేశ్వరస్వామి వారు అందరికన్నా ఎక్కువ సరకులను కొనుగోలు చేశారు.

శ్రీ స్వామివారు మొత్తం 22 లక్షల రూపాయల విలువగల సరకులను కొనుగోలుచేశారు. ఈ సరకుల కొనుగోలుపై స్వామివారికి 40వేల రూపాయల బోనస్ వచ్చినది.

శ్రీ వెంకటేశ్వర స్వామివారు కొనుగోలుచేసిన వస్తువులలో ప్రధానమైనవి. 122937 కిలో గ్రాముల వెయ్యి 8918 కిలో గ్రాముల బాదం పప్పులు. సుమారు 2 వేల కిలో గ్రాముల జీడిపప్పు కుంకుమపువ్వు. కర్పూరం, కస్తూరి.

శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి 5 కోట్ల రూపాయల విలువగల ఆస్తి ఉన్నది. దీనిపై పాలికి 2 కోట్ల రూపాయల రాబడి ఉన్నది.

రాష్ట్రంలో విస్తారంగా కొత్తరకం గోధుమ పండించే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 18

మన రాష్ట్రంలోని భూములలో భారీయెత్తున పండించడానికి వీలైన కొత్తరకం గోధుమను రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం రూపొందించింది.

మెక్సికో భారత దేశాల గోధుమ గింజల నుండి ఈ కొత్తరకం మిశ్రమ జాతిని ఉత్పత్తిచేసారు.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ.పి. సుబ్బారెడ్డి నిన్న ఈ కొత్తజాతి గోధుమను చూసారు.

సంస్థ శాస్త్రజ్ఞులమధ్య శ్రీ సుబ్బారెడ్డి రాలాసేపు గడిపారు. గోధుమపెంపకం విషయంలో శాస్త్రజ్ఞులు సాధించిన అభివృద్ధిని మంత్రి తెలుసుకున్నారు. సంస్థ కృషిపట్ల శ్రీ సుబ్బారెడ్డి హర్షం ప్రకటించారు.

రెండవపంటగావైనా ఆంధ్రరైతులు గోధుమ పండించడానికి ఈ కొత్తరకం గింజలు ఉపయోగపడవచ్చునని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ఇలా మనరాష్ట్రంలో కూడా పెద్దయెత్తున గోధుమను పండించగలిగితే గోధుమకోసం విదేశాల ఆధారపడే అవస్థ తప్పుతుందని ఆయన అన్నారు.

సంస్థపరిశోధనలలో భారంగా పెక్కురకాల గోధుమలను ఉపయోగించుకుంటూ జరిగిందనీ, ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా వున్నవనీ ఒక సందర్భంలో ఆకాశానికి మూడువేల మీటర్ల గోధుమఉత్పత్తి జరిగిందని వ్యవసాయ శాఖపై రెక్టర్ శ్రీ టి.వి.రెడ్డి చెప్పారు.

తైచుంగ్ మొదటిరకం ధాన్యం గింజలను వాడిచూస్తేఎకరాకు 7400పౌనుల దిగుబడిని సాధించ గలిగినట్టు కూడా డైరెక్టర్ వెల్లడించారు. ఐతే ఈ పంటకు త్వరగా తెగులుపట్టే ప్రమాదం ఉన్నది. అందువల్ల ఇతర అంశాలపై పరిశోధనలు కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు.

పంజాబీ సూబా సమస్యపై ఢిల్లీలో అగ్రస్థాయి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

పంజాబీ సూబా సమస్యపై న్యూఢిల్లీలో నేడుకూడా చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్ కిషన్ హోమ్‌మంత్రి శ్రీ దర్బారా సింగ్ నేడు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందాతో సుదీర్ఘమైన చర్చలు జరిపారు. హరియన ప్రంట్‌నుండి అఖిలపక్ష ప్రతినిధివర్గం ఒకటి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్నది.

పంజాబ్ రాష్ట్రాన్ని పంజాబీసూబా, హర్యనప్రంట్ అని రెండుగా విభజించవలసిన అవశ్యకతను గూర్చి యీ ప్రతినిధి వర్గం కాంగ్రెస్, అధ్యక్షునికి సత్వరం చెప్పినట్టు తెలుస్తున్నది.

ఈ సందర్భంగా వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ కేశవ్‌ను కూడా కలుసుకోవలసినదిగా కామరాజ్ వారికి సలహా ఇచ్చారు.

త్వరలో పంజాబీ సూబా సమస్యపై తమ అభిప్రాయాలను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి అందచేయగలమని శ్రీ కామరాజ్ నేడు విలేఖరులతో మాట్లాడిన సందర్భంలో సూచించారు.

పుష్కరంక్రితమే చైనా నిజరూపం తెలిసినట్టు ఇందిర ప్రకటన

కైరో, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ.)

1954సంవత్సరంలో తన తండ్రితో పాటు చైనా సందర్శించినప్పుడే చైనా నుండి మన దేశానికి ప్రమాదం ఉన్నదనే అభిప్రాయంకలిగినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ "అల్ అహ్రామ్" పత్రిక ఎడిటర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు, అప్పట్లో ఈ మాటను తండ్రితో అంటే అయన తేలికగాకొట్టిపారేసారని ఐతే బాండుంగ్ సభ జరిగినప్పుడుతనకు కూడా ఈఅభిప్రాయం కలుగుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారనిఆమె చెప్పారు.

గోదావరి నదిలో శివరాత్రి స్నానాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ.)

మహా శివరాత్రి సందర్భంగా నేడు లక్షమంది ప్రజలు గోదావరి నదిలో స్నానం చేశారు.

దురదృష్ట వశాత్తు స్నానాలకు వెళ్ళినవారిలో ఇద్దరు యువకులు నదిలో మునిగిపోయారు. వీరిద్దరు అన్నదమ్ములు ఒకరికి 18, మరొకరికి 16 సంవత్సరాలు.

సిబ్బంది కార్డ సంఖ్య నాలుగురెట్లు పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

గత 18 సంవత్సరాలలో కేంద్ర మంత్రిత్వశాఖ సిబ్బందికి కాదు కోవడానికి ఇచ్చిన కార్డుల సంఖ్య నాలుగురెట్లు పెరిగినది.

1952 ఆగస్టు ఒకటవ తేదీనాడు సిబ్బంది కార్డుల సంఖ్య 86 ఉండగా 1965 ఆగస్టు ఒకటవ తేదినాటికి 188 కార్డులు ఉన్నట్టు శాస్త్రీయ మంత్రిత్వశాఖ తెలిపినది.

అయితే ఈ సంఖ్యలో విద్యా మంత్రిత్వశాఖ కార్డులు లెక్కలు చేర్చలేదట. ఇటీవల ఆ మంత్రిత్వ శాఖను పునర్ వ్యవస్థీకరించినందున వివరాలు అందలేదట.

నయాహాతి సైట్‌లో అల్లరి మూకపై బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

కూర్పురైల్వేలో, సియాలా సెక్షన్‌లోని నయాహాతి రైల్వేస్టేషన్‌లో దౌర్జన్య చర్యలకు దిగి వెయ్యిమంది జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు నిన్న బాష్పవాయువు ప్రయోగించారు.

ఇక్కడి పోలీసుకేంద్ర శాఖాలయానికి అందిన సమాచారాన్ని బట్టి జనం రాళ్ళురువ్వినందున స్త్రీలు, పిల్లలతో సహా 17 మంది గాయపడ్డారు.

మరూరు డజన్ మంది పోలీసులు కూడా గాయపడ్డారు.

ఈ సంఘటనకు సంబంధించి 11 మందిని నిర్బంధించారు.

ఖుట్టలో బియ్యం దాచుకొని తినుకు పోతుండగా ఒక చిల్లరవర్తకుడిని రైల్వే పోలీసు బృందం అరెస్టుచేయగా ఈ సంఘటన జరిగినది.

వర్తకుని అరెస్టుపట్ల విద్యార్థిని అని చెప్పుకొంటున్న ఒక ప్రయాణికుడు అభ్యంతరం తెలిపాడు. దానితో పోలీసులు అయనను కూడా పోలీసుస్టేషన్‌కు తమవెంట రమ్మని అదేశించారు. ఆ తర్వాత వారినిదగ్గరలోని పోలీస్టేషన్‌కు ప్రశ్న లడగడానికి తీసుకుపోయారు. వారు వెడుతుండగా దారిలో గొడవ ప్రారంభమైనది.

సమసిపోతున్న కేరళ సమర సమితి ఉద్యమం

త్రివేంద్రం, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

కేరళ సమర సమితి ఉద్యమానికి తగినంత ప్రజాదరణ లభించలేదని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వార్తల వల్ల తెలుస్తున్నది.

కేరళ సమర సమితి కార్యాచరణ మండలి నేడు సమావేశమై పరిస్థితిని పరిశీలించినది.

నేడు వివిధ ప్రాంతాలలో పికెటింగ్ చేసిన వేరానికిగాను 70మంది మాత్రమే అరెస్టయినారు.

ఉపగ్రహ ప్రయోగంలో ఫ్రాన్స్‌కు విజయం

హామ్మాగర్, (అల్జీరియా) ఫిబ్రవరి 18 (రాయిటర్)

అంతరిక్ష పరిశోధనలకోసం ఉద్దేశించిన చిన్న బంగారుతేరుతో నిర్మించిన ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టి ఫ్రాన్స్ నిన్నరాత్రి రోదసీ విజయం సాధించిన రష్యా, అమెరికాల సరసకు చేరినది.

మూడంతెల రాకెట్‌తో ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఫ్రాన్స్ ఉపగ్రహప్రయోగాలలో ఇది మూడవది.

మన దేశంలో కరువు బాధితుల సహాయార్థం హాలెండ్ ఉద్యమం

హెల్దర్ సమ్. హాలెండ్, ఫిబ్రవరి 18 (రాయిటర్)

భారతదేశంలో కరువు నివారణకుగాను, బాధితులకు సహాయానికిగాను రేపు ఇక్కడ దేశవ్యాప్తంగా రెండు గంటలపేపు విరాళాల సేకరణ ఉద్యమం జరుగుతుంది.

ప్రమాదాన్ని సూచించి, ప్రజలను సన్నద్ధులనుచేసే చర్చి గంటలను రేపు మ్రోగిస్తారు.

రేడియో, టెలివిజన్ కార్యక్రమాలన్నింటిని రద్దుచేసి కరువుకు సంబంధించిన వార్తలను రెండు గంటలపేపుప్రసారం చేస్తారు.

దక్షిణవియత్నామ్‌కోస్తా రాష్ట్రాలలో పోరాటం; వియత్కాంగ్‌కు నష్టాలు

సైగాన్, ఫిబ్రవరి 18 (రాయిటర్)

కోస్తాజిల్లాలలో అమెరికన్ దళాలు రెండు కోణాలనుండి ముట్టడి జరిపిన పోరాటాలలో 1250 మంది వియత్‌కాంగ్ సైనికులు మరణించినట్టు నేడు ఇక్కడ ప్రకటించారు.

ఒకవాటి వియత్‌కాంగ్ కంచుకోటను ఎల్లాగైనా ధ్వంసం చేయాలని అమెరికన్ సైన్యాలు పట్టుదల వహించి పోరాటాలు సాగించాయి.

280 మంది వియత్‌కాంగ్ సైనికులు బందీలుగా చిక్కారు.

ప్రభుత్వ ఆస్పత్రిడాక్టర్ల ప్రైవేట్ ప్రాక్టీసుపై పరిశీలనకు కమిటీ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 18 (పి.టి ఐ)

జనరల్ హాస్పిటల్స్‌లో పనిచేసే గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్లు ప్రైవేట్ ప్రాక్టీసుచేసే విషయమైపరిశీలనకుగాను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్రశాఖ కార్యవర్గం కమిటీని నియమించినది.

కమిటీకి డాక్టర్ ఎమ్. వి. కృష్ణారావు అధ్యక్షుడు.

మెడికల్ కాలేజీలలో అధ్యాపకులుగా పనిచేసే వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీసును మానివేసేటట్టు ఇవ్వవలసిన జీతాలను గురించి కూడా కమిటి పరిశీలిస్తుంది.

బావుల త్రవ్వకం ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని రెవెన్యూమంత్రి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 18

శాశ్వత అనావృష్టి ప్రాంతాలలో ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణ జిల్లాలలో భారీయెత్తున ఇరిగేషన్ బావుల త్రవ్వకానికి వ్యవసాయశాఖ ప్రతిపాదనలు తయారు చేయాలని రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు సూచించారు.

ప్రభుత్వం ఆ విధంగా త్రవ్వించిన బావులు ప్రభుత్వ ఆజమాయిషీ, అధీనత్వం క్రిందనే ఉండాలనీ. అయితే ఆ బావులనుండి నీరు సరఫరా చేసుకున్న వారివద్ద భూమిశిస్తు వసూలు చేయాలని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు. బావి త్రవ్వడానికి కావలసిన స్థలాన్ని ప్రైవేటువ్యక్తుల భూమినుండి ప్రభుత్వం సేకరించవచ్చునని ఆయన అన్నారు. ఆ భూమికి చుట్టుప్రక్కలలోని ఇతరుల భూములకుకూడా నీటినుబట్టి బావి నుండి నీరు సరఫరా చేయాలని రెవెన్యూ మంత్రి చెప్పారు.

బావుల త్రవ్వకానికి సంబంధించిన విషయాలు చూడడానికి పూర్వపు హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఒక శాఖ ఉండేదని శ్రీ రామచంద్రారెడ్డి గుర్తు చేస్తూ ఆ శాఖ ప్రయోజన కరమైన పనిచేసినదనీ. ఆ శాఖను ఇప్పుడు పునరుద్ధరించవచ్చునని అన్నారు.

భారీఎత్తున బావులను త్రవ్వించడం ద్వారా మాత్రమే ఇరిగేషన్ సౌకర్యాలు సమకూర్చడం సాధ్యంకాగలదని మంత్రి చెప్పారు. వ్యవసాయ దారులు స్వంతంగా బావులను త్రవ్వడం అత్యంత వ్యయంతో కూడిన విషయం పైగా, బావులు త్రవ్వడంలో అనేక చోట్ల రాయి పడడంవల్ల, అంటు ఇది అదృష్టంపై ఆధారపడిన విషయంగా తయారైనది. ప్రభుత్వ ఆధ్వర్యంక్రింద విస్తృత కృషి జరిపినప్పుడూ మాత్రమే గణనియమైన ఫలితాలను పొందితత్వము బావుల త్రవ్వకానికై వ్యవసాయ దారులకు సబ్సిడీ, రుణాలు మంజూరుచేసే ప్రస్తుత పద్ధతివల్ల ఫలితాలు సంతృప్తికరంగాలేవని రెవెన్యూమంత్రిచెప్పారు.

అనావృష్టి ప్రాంతాలలో యంత్రపరికరాల సహాయంతో బావులు త్రవ్వడానికి ప్రభుత్వం ప్రారంభించిన పథకానికి స్పందనవల్ల గ్రామంలో ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ రామచంద్రారెడ్డి, పై విధంగా చెప్పారు.

ఇరిగేషన్, ఆహార, వ్యవసాయ శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఈసభకు అధ్యక్షత వహించారు. ఆయన ఈ పథకాన్ని ప్రశంసిస్తూ, మొదట పేద రైతులకు ఈ పథకంక్రింద ప్రయోజనం లభించేటట్టు చూడాలని వ్యవసాయ శాఖను కోరారు. బావుల లోతును ఎక్కువ చేయడానికి సంబంధించిన పథకానికి ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడానికిప్రతిపాదనలు సమర్పించవలసినదిగా వ్యవసాయ శాఖ డైరెక్టర్‌ను మంత్రి కోరారు: ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతిప్రకారం వ్యవసాయదారులకు 40 రూపాయల ఖర్చుపై యంత్రాలను అద్దెకు తీసుకోవడం జరుగుతున్నదనీ. పేదరైతులు అంత వ్యయాన్ని భరించలేరని శ్రీసుబ్బారెడ్డి అన్నారు.

పేదవారికి సహాయం చేయాలన్న ఆశయంతో ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు పేదలకు అందడం లేదని శ్రీ సుబ్బారెడ్డి విచారం వెలిబుచ్చారు.

వీలయినంత త్వరలో సోవలిజం స్థాపన

(మిగతా 8వ పేజీలో)

తొలుగురు వైమానిక దళ ఉద్యోగులకు రాష్ట్రపతి అవార్డులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

శౌర్యసాహసాలు ప్రదర్శించినందుకుగాను జనరల్ డ్యూటీ (పైలట్) స్క్వాడ్రన్ లీడర్ ఇంద్రజీత్‌సింగ్ పర్మార్‌కు రాష్ట్రపతి "విరచక్ర" అవార్డు చేశారు.

శౌర్యపతకాలు పొందిన వర్మ, ఫ్లయిట్ సర్జంట్ వాసుదేవన్ పల్లాపోతం, ఫ్లయిట్ సర్జంట్ లింగా రామయ్య ఈ ముగ్గురికి కూడా రాష్ట్రపతి మరణానంతరగతి "అశోకచక్ర" అవార్డు లభించాయి.

పాకిస్తాన్‌తో జరిగిన సంఘర్షణ సమయంలో, స్క్వాడ్రన్ లీడర్ ఇంద్రజీత్‌సింగ్ పర్మార్, శత్రుస్థావరాలపై 16 విమానాల విహారానికి నాయకత్వం వహించారు. అంతేకాక అయన, రాత్రిపూట విమానగస్తీ కార్యక్రమాలు కూడా నిర్వహించి ఒంటరిగా పాకిస్తాన్ యుద్ధవిమానాలను అటకాయించారు. కాంబులు ప్రయోగించడానికివచ్చినశత్రువిమానాలను రెండు సందర్భాలలో వెంటాడితరిమివేశారు

శౌర్యపతకాలు పొందిన వర్మ గణతంత్ర దినోత్సవం ఫిబ్రవరి 14వ తేదీన, గోవా విమానాశ్రయంలో నౌకాదళ కాంబాటు విమాన, ప్రయోగాత్మక అభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో, విమానం వెనుక భాగానికి నిప్పంటుకొని ప్రేలుడు సంభవించింది. విపత్తును పైతం లెక్కచేయకుండా అయన అత్యంత చాకచక్యం ప్రదర్శించి విమానాన్ని జాగ్రత్తగా విమానాశ్రయంలో దింపారు.

ఫ్లయింట్ సర్జంట్ వాసుదేవన్ పల్లావరం ఫ్లయింట్ సర్జంట్ లింగా రామయ్య, ప్రాణాపాయాన్ని సైతం లెక్కచేయకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అత్యంత క్లిష్టమైన కార్యాలను విజయవంతంగా నిర్వహించారు.

కాశ్మీర్‌లోని సేనల తగ్గింపు ప్రమాదకరమని పి. ఎస్. పి. హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

జమ్మూ-కాశ్మీర్‌లో సాయుధ బలాలను తగ్గించడంవల్ల దురాక్రమణదారుల నుండి దేశానికి ప్రమాదం పొంచుతుందని ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడు హెచ్చరించినది.

1949 యుద్ధ విరమణ ఒప్పందం కాలంనాటిస్థాయికి కాశ్మీర్‌లోని మన బలాలను తగ్గిస్తారన్న వార్త ఆందోళన కలిగిస్తున్నదని పి. యస్. పి. వ్యాఖ్యానించినది

కాశ్మీర్ సమస్యను క్లిష్టతరంచేసి, మన భూభాగాన్ని చైనా దురాక్రమణదారులకు దత్తం చేయమని అడగడానికి గాను కొన్ని వర్గాలకు ధైర్యం ఇచ్చిన తాష్కెంట్ ఒప్పందాన్ని తాము బలపరచలేమని కార్యవర్గం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

తాష్కెంట్ ఒప్పందం పద్ధతిలో చైనాతో కూడా ఒప్పందం కుదుర్చుకోవాలనే ఆందోళనలకు ఈ ఒప్పందం అవకాశం కల్పించినదని తీర్మానంలో విమర్శించారు.

వియత్కాంగ్‌ను గుర్తించే విషయమై చర్చలకు అమెరికా సంసిద్ధత

వాషింగ్టన్, ఫిబ్రవరి 18 (రాయిటర్)

శాంతి చర్చలకు ఉత్తర వియత్నామ్ అంగీకరిస్తే వియత్కాంగ్‌ను గుర్తించే విషయం మాట్లాడడానికి అమెరికా సిద్ధమని విదేశాంగ మంత్రి డీన్ రస్క్ నేడు ఇక్కడ ప్రకటించారు.

సెనేట్ విదేశాంగ సంబంధాల సంఘం సమావేశంలో ఆయన పై విధంగా అన్నారు.

ఎట్టి పరిస్థితులలోనూ వియత్‌కాంగ్‌ను గుర్తించే ప్రసక్తిలేదని దక్షిణ వియత్నామ్ ప్రధాని చేసిన ప్రకటన గురించి ప్రశ్నించగా అయన పైవిధంగా చెప్పారు.

జపాన్ ప్రతిపాదనపై మండలి సభ్యదేశాల పరిశీలన

అక్కరాజ్యరమితి, ఫిబ్రవరి 18 (ఎ.ఎఫ్.పి)

వియత్నామ్ సమస్యపై ఇక్కడి జపాన్ ప్రతినిధి. ఈనెల మండలి అధ్యక్షుడు అయిన అర్జెంటీనా సమర్పించిన ఒక ప్రతిపాదనను మండలిలో కాశ్మీర్ సభ్యదేశాలైన పదిదేశాల ప్రతినిధులు పరిశీలిస్తున్నారు.

బొగ్గుగని ప్రమాదంలో ఐదుగురు కార్మికుల దుర్మరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 18

రామగుండం సమీపంలోని ఒక బొగ్గుగనిలో ప్రమాదం సంభవించి పలితంగా ఐదుగురు కార్మికులు మరణించారు.

సూర్యాపేట సమీపగ్రామంలో ధనిక రైతు కుటుంబానికి చెందిన నలుగురి హత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 18

సూర్యాపేటకు రెండుమైళ్ళ దూరంలో గల ఒక గ్రామంలో నేటి ఉదయం సంపన్నుడైనవ్యవసాయదారునికుటుంబ సభ్యులు నలుగురు గొడ్డలితో హత్యచేయబడి రక్తపు మడుగులో పడి ఉన్నారు.

చెడురు వారి గూడెంలో వి ఆ ఇంట్లో రెండు పెట్టెలలో గల విలువైన వస్తువులు గల్లంతైనవి. పెట్టెల ప్రక్కగా పడిఉన్న రక్తసిక్తమైన గొడలి మినహా మరే ఆనవాళ్ళు లభించడంలేదు.

హైదరాబాద్ నుండి లూసీ. మెహార్ అనే పోలీస్ కుక్కలను హత్యా ప్రదేశానికి తీసుకువెళ్ళారు. అవి పసిగట్టి ఇచ్చిన కొన్ని ఆనవాళ్లను పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ రంగారెడ్డి అనే వ్యక్తి ఇంట్లో యీ హత్యజరిగినది. ఏ వేలల శిశువును కూడా గొడ్డలితో హత్య చేశారు. శ్రీ రంగారెడ్డి తనబంధువుతోకలసి సూర్యాపేటలో సినిమా చూడటానికి వెళ్లారు. విధవరాలైన ఆయన సోదరి, ఆయన భార్య (80), నాలుగు సంవత్సరాలకు మారుడు, ఆయన రెండవ కుమారుడైన ఐదు వేలల మగ శిశువును హత్యచేశారు.

హత్య జరిగిన ప్రదేశానికి వెళ్ళిన "ఆంధ్రభూమి" విలేకరి, తాను సేకరించిన సమాచారం ఆధారంగా యీ వివరాలను తెలియచేస్తున్నారు.

హత్యచేయబడిన వ్యక్తులు నిద్రపోతున్నారు. 14 సంవత్సరాల వయస్సుగల జీతగాడుకూడానిద్రపోతున్నాడు. వారు ఒక్కడే జీవించి ఉన్నాడు. ఐతే యీ హత్యనుగూర్చి తనకేమీ తెలియదని అంటున్నాడు. అప్పుడు అతడు కూడా గాఢనిద్రలో ఉన్నాడట. శ్రీ రంగారెడ్డి అర్ధరాత్రి ఇంటికి తిరిగివచ్చి తలుపు కొట్టాడట అజ్ఞాతవ్యక్తి ఒకడు ఇంట్లోనుండి కుతూకి తలుపు తెరుచుకుని బయటకు పారిపోతుండగా శ్రీ రంగారెడ్డి అతనిని కొంతదూరం తరిమారట.

ఆయన తన బంధువుతో లోపల ప్రవేశించే సరికి ఇంట్లోని వారంతా రక్తపు మడుగులోపడి ఉండటం కనుపించినది.

శ్రీ రంగారెడ్డి వెంటనే నల్లగొండ వెళ్లి పోలీస్ సూపరింటెండెంట్‌కు సంఘటనను గూర్చి నివేదించారు.

నేటి తెల్లవారు ఝామునవే ఆ గ్రామానికి వె

పంచాంగం

శనివారం, ఫిబ్రవరి-19

స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర మాఘ. కృష్ణ చతుర్థశి మధ్యాహ్నం గం 12-52 నిలవరకూ తదుపరి అమావాస్య శ్రవణం ఉదయం గం 9-16 నిల వరకు. తదుపరి ధనిష్ఠ వర్జ్యం మధ్యాహ్నం గం 1-42 నిల నుండి గం 3-28 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము ఉదయము క్రీడారంగ సంబంధ విషయాలలో, స్పెక్యులేషన్ కూ, వ్యాపారపు ఒప్పందములకూ. ఉద్యోగ ప్రయత్నములకూ. గృహారంభములకూ ముహూర్తములకూ కొనుగోలుచేయుటకూ శుభముకాదు.

మధ్యాహ్నా సాయంత్రసమయములు ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ సంగీత, నాటక చలనచిత్ర రంగసంబంధ విషయములకూ, స్పెక్యులేషన్ కూ శుభముకాదు.

వ్యాపారరంగం :- మూనెలు మూనెగింజలు యథాతథముగానుండును. వెండి బంగారములూ ప్రత్తి జనపనారి పట్టాలు పేర్లు ధరతగ్గును.

ఆంధ్రభూమి

శనివారం, 19 ఫిబ్రవరి 66

హక్కులు: బాధ్యతలు

రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంపుదల సమస్యపై ఒకరకంగా మంత్రి వర్గంపై ఒత్తిడి ఎక్కువవుతున్నది ప్రస్తుతం కొంచెం యిబ్బందికరమైన స్థాయికి చేరుకుందని చెప్పినా అతిశయోక్తి కాదు. నాన్‌గజెటెడ్ ఉద్యోగుల సంఘాలు యీ సమస్య వచ్చే శుక్రవారం లోపల తేలాలంటున్నారు. లేకపోతే తాము తీసుకోదలచిన ప్రత్యక్షచర్యలను సూచిస్తూ నోటీసు యిచ్చారు ఇదే సమస్యను పురస్కరించుకుని గవర్నర్ అసెంబ్లీలో మొన్న ప్రతిపక్షాల వారు "వాకౌట్" చేశారు. ముఖ్యమంత్రి వివరించిన సాధక బాధకాలు, స్వాంతన వచనాలు వారికి సంతృప్తికలిగించలేదు ఉద్యోగి సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర ఆర్థికమంత్రి చర్చలు జరుపుతున్నారని, యీ సమస్యను ఎలా పరిష్కరించాలో పరిశీలిస్తున్నారనీ ముఖ్యమంత్రి అన్నారు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఖ్య మొత్తం మూడున్నర లక్షల నుండి నాలుగు లక్షల దాకా ఉంటుందని అంచనా. ఒక్కొక్క కుటుంబంలో సగటున ఐదుగురు సభ్యులుంటారని స్థూలంగా అనుకుంటే, యిరవై లక్షల మందికి సంబంధించిన సమస్య యిది.

ప్రభుత్వోద్యోగులకు — ముఖ్యంగా ఎన్ జీవోలకు — జీతాలు చాలనిమాట వాస్తవం; ఆ విషయాన్ని కాదనడం ఎలా? వారిలో అత్యధిక కుటుంబాలు చాలీ చాలని వేతనాలతో కనీసపు అవసరాలు కూడా తీరక అవస్థపడుతున్నారు. వాళ్ళ పరిస్థితి మెరుగుపరచడం తప్పకండా అవసరం. వాళ్ళంతా విద్యావంతులు. కర్మకర్మంగా ప్రయత్నించి కనీసం ఒక్క విషయంలో సంఘటితమైనారు బలమైన సంఘాలను ఏర్పరచుకున్నారు తమ హక్కులకోసం. అధిక వేతనాల కోసం. గట్టిగా ఆందోళన చేయగల సదస్తాబలాన్ని సంతరించుకున్నారు.

మంచిదే: ఎవరూ అభ్యంతరం చెప్పవలసిన అగత్యం లేదు ప్రభుత్వ యంత్రాంగానికి వారే ప్రాతిపదిక. గజెటెడ్ ఆఫీసర్లు, అందులో ఉన్న అధికారులు, ఆ పైన మంత్రివర్గం — అందరూ ఉన్నారు నిజమే ఎందరున్నప్పటికీ, ప్రభుత్వ యంత్రాంగాన్ని చాలా వరకూ నడిపేది ఎన్ జీవోలు. ఏ కార్యాలయంలోనైనా పనిని స్తంభింపచేయగలిగే శక్తి చురుకుగా నడిపించగలిగే శక్తి వారికుంది తమకు ప్రత్యేకమైన ఆసక్తి ఉన్న విషయాలలో తప్ప మంత్రులు ఉన్న అధికారులపైనా, వాళ్లు తమ కిందిశ్రేణి ఆఫీసర్లపైనా వాళ్ళు ఎన్ జీవోలపైనా ఆధారపడి కాలక్షేపం చేస్తూంటారు అది బ్యూరోక్రసీ యొక్క ప్రాథమిక సూత్రం. ప్రకృతి నియమమైనా మారవచ్చుగాని, యీ నియమం మారదు.

మండిపోతున్న ధరల దృష్ట్యా ప్రభుత్వోద్యోగుల వేతనాలు పెంచవలసిందే. సంఘంలో ఏ ఒక్క వర్గమూ బాధపడకూడదు ప్రభుత్వ రథచక్రాలను నడిపిస్తున్న వారు అసలే బాధపడకూడదు. తాము సాగిస్తున్న ఆందోళనపట్ల సంఘంలోని తక్కిన వర్గాల సానుభూతిని ఆశిస్తున్నారు గవర్నర్, ప్రభుత్వ సిబ్బందికూడా కొంత ఆత్మశోధన చేసుకుంటే బాగుంటుంది.

వారి కోర్కెలు సమంజసమైనవి; సందేహం లేదు. వాటిని ప్రభుత్వం తీర్చవలసిందే. ఐతే కొన్ని ప్రశ్నలు. తమకు ప్రభుత్వం న్యాయం చేయలేదన్నంత వరకూ తెలుసుకున్నవారు. తమ ప్రవర్తనవల్ల బాధలకు గురి అవుతున్న ప్రజల సంగతి ఎప్పుడైనా ఆలోచించారా? ఎన్ జీవో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేరు; గ్రామాలకువెళ్లి గ్రామాధికారులపైనా, భీదరైతులపైనా జులుమ్ చలాయించే రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేరు. తన కుర్చీలో తానొక సెహోలియన్. తన దగ్గరకు వచ్చిన అభాగ్యుడివంక కన్నెత్తి చూడడు; ఫైలు తన చేతిలో ఉన్నంతవరకూ ముప్పుతిప్పలు పెట్టిగాని పంపించడు. ఆవగింజంత అధికారం ఉన్నా సరే, దానిని అణుబాంబువలె ప్రయోగిస్తాడు. తాను వేరు; ప్రజలు వేరు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా యిదే వాతావరణం. తన హక్కులే తప్ప బాధ్యతలు అతనికి గుర్తుండవు తన "మామూళ్లు" ఖచ్చితంగా వసూలు చేస్తూనే దేశంలో పెరిగిపోతున్న అవినీతి గురించీ, పాలకవర్గపు కాలుష్యాన్ని గురించీ ప్రయివేటు సంభాషణలో అనర్గళంగా ఉపన్యసిస్తాడు.

ఇవన్నీ ఉటంకించడం ఎన్ జీవోలను విమర్శించడం కోసం కాదు. వారి హక్కులు సమంజసమైనవే. కాని, మొత్తం రాష్ట్రంలో దాదాపు నాలుగుకోట్ల ప్రజలున్నారు. అధికధరలనేవి అందరినీ వేధిస్తున్నాయి. మూలవేళ్లలో చికిత్స జరితేగాని యీ సమస్యకు పరిష్కారం ఉండదు. అందులో తమ పాత్ర ఏమిటి? తమ బాధ్యతలేమిటి?- అని ప్రభుత్వ సిబ్బంది ఆత్మశోధన చేసుకుంటే బాగుంటుంది. అవినీతిని ఎదుర్కోవడానికి సంఘటితంగా కృషిచేస్తే ప్రజానీకం సంతోషించి కృతజ్ఞతలర్పిస్తుంది.

బ్రిటన్, ఇండియాల మధ్య సరాసరి విమాన సౌకర్యం

లండన్ ఫిబ్రవరి 18 (రాయిటర్) బ్రిటన్ ఇండియాలమధ్య సరాసరి విమాన సర్వీసు నేడు ప్రారంభమైంది. 707 జెట్‌లు విమానం ఒకటి నేడు లండన్ విమానాశ్రయం నుండి బొంబాయికి బయల్దేరినది.

లావోస్ అభివృద్ధికి అమెరికా సహాయం హంఫ్రీ ప్రకటన

వియంతియేన్, ఫిబ్రవరి 18

లావోస్ ఆర్థికాభివృద్ధి విషయంలోనూ, మీకాంగ్ నదిలోయ అభివృద్ధి విషయంలోనూ రాయల్ లావో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలన్న అమెరికా ప్రభుత్వ కృతనిశ్చయాన్ని వైస్ ప్రెసిడెంట్ హంఫ్రీ స్పష్టంచేశారు.

శ్రీ హంఫ్రీ థాయ్‌లాండ్ నుంచి వియంటియేన్ వెళ్ళారు. దారిలో ఆయన విమానంలోనుంచి మీకాంగ్ నదిలోయ పథకాలను లావోస్, థాయిలాండ్ దేశాలకు ఉపయోగపడే విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ నిర్మాణాన్నలాలను చూశారు.

ప్రధాని సౌవన్న ఫౌమాతో వైస్ ప్రెసిడెంటు హంఫ్రీ సమావేశమైన అమెరికన్ అధికారులు మూడు గంటల పాటు లావోస్‌కి సహాయకార్యక్రమాలను గురించి మీకాంగ్ రామగుమ నదుల అభివృద్ధిపథకాలనుగురించి విందు సమావేశంలో చర్చించారు.

ఇదివరలో అమెరికా తమ దేశానికి అందజేసిన సహాయానికి, భవిష్యత్తులో చేస్తామని ఇచ్చిన వాగ్దానాలకు ప్రధాని సౌవన్న ఫౌమ కృతజ్ఞత తెలిపారు తమ చర్యలు ఆర్థికవిషయాల గురించి ఆయన తెలిపారు.

లావోస్ తన అవసరాలకూ, ఎగుమతి చేయటానికి కూడా ఆహారం పండించటంలో అమెరికా ఇదివరలో లాగానే తాను చేయగల్గిన సహాయం అంతా చేస్తుందని శ్రీ హంఫ్రీ అన్నారు.

శ్రీ హంఫ్రీ ప్రత్యేకంగా థాయ్‌లాండ్‌కి తిరిగివచ్చేముందు హెలికాప్టర్ లోనుంచి థాయిలాండ్ అభివృద్ధి పథకాలు కొన్నిటిని చూశారు.

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ పథకాలు ప్రెసిడెంటు జాన్సన్ ఆగ్నేయాసియా అభివృద్ధికి చేసిన ప్రతిపాదనలో సూచించినట్టివి.

1965 ఏప్రిల్ నెలలో ప్రెసిడెంటు జాన్సన్ ఆగ్నేయాసియా అభివృద్ధికి శూన్య పథకం ఒకటి ప్రతిపాదించారు దానికి అమెరికా పెద్ద ఎత్తున సహాయం ఇస్తుంది అన్నారు. అమెరికా నామ్‌గూమ్ పథకానికి మొదటి కిస్తగా కోటి 80 లక్షల డాలర్లు సహాయం లభింపజేశారు. మామాంగ్ పథకం మీద ప్రాథమిక కృషికి దాదాపు 40 లక్షల డాలర్లు మంజూరుచేశారు.

వాణిజ్యాభివృద్ధ గురించి చర్చలకు వచ్చే నెలలో యుగోస్లావ్ ప్రతినిధుల రాక

అహమదాబాద్ ఫిబ్రవరి 18 (పి.టి.ఐ) భారత, యుగోస్లావియా దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధిపరచడానికి చర్చలు జరిపే నిమిత్తం యుగోస్లావ్ అధికార ప్రతినిధివర్గం వచ్చే నెలలో ఢిల్లీకి వస్తుందని యుగోస్లావ్ రాయబారి డాక్టర్ రాదివోజ్ యువాలిక్ తెలిపారు.

వచ్చే నెలలో జరిగే సంభాషణల ఫలితంగా ఉభయదేశాల మధ్య దీర్ఘకాలిక వాణిజ్య సంబంధాలు ఏర్పడవచ్చునని ఆయన అన్నారు

ఇండియా రావాలన్న అహ్వానాన్ని కూడా మార్షల్ టిటో అంగీకరించారని ఆయన చెప్పారు

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఈ యేడాదిలో యుగోస్లావియా సందర్శనకు అంగీకరించారని ఆయన తెలిపారు.

ఇండియాకు సహాయంపై అమెరికన్ క్రైస్తవ సంస్థల కృషి

న్యూయార్క్, ఫిబ్రవరి 18

ఇండియాలో ఏర్పడిన ఆహారకొరత తీర్చేందుకు ఇవ్వటానికి ఇవ్వవలసిన సంఘాలనాయకులు తమతమ శాఖలను కోరుతున్నారు.

కౌన్సిల్ రిలీఫ్ సర్వీస్ (వి. ఆర్. ఎస్) నిర్వాహక డైరక్టరు బిషప్ ఎడ్వర్డ్ స్వాన్ స్టా జాతీయ చర్చిలమండలి విదేశీ విభాగం అధిపతి డాక్టర్ డేవిడ్ స్టాలిన్ చేసిన ఒక ప్రకటనలో ఈవిజ్ఞప్తి చేశారు. వాటికన్ మంచి ప్రపంచచర్చిల మండలి కార్యాలయం నుంచి వెలువడిన విజ్ఞప్తి ననుసరించి వీరి ప్రకటన చేశారు.

మంగళవారం నాడు పాస్టర్ సెంటు కౌన్సిల్ చర్చినాయకులు ఈ ప్రకటనను ఇండియాలో తమతమ సహాయ కార్యక్రమాలను పాల్గొంటున్నవారికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

చర్చి వరల్డ్ అని సంఘం డైరెక్టరు జేమ్స్ మెక్ గ్రాత్. అమెరికన్ ప్రొటెస్టెంట్ క్రైస్తవులు పంటకోసం 50 000 డాలర్లు విరాళాలు సేకరిస్తారని ఇండియాలో కరువు నివారణకు పథకం చర్చిల మండలి సేకరించి తలపెట్టిన 30 00 000 డాలర్లలో ఇది ఒక భాగమని చెప్పారు. ఈ నిధులలో ఆహార పదార్థాలు ఔషధాలు కొని పంపిణీ చేయిస్తారు. ప్రస్తుతం ఇండియాలో ఈ సంస్థ 3000 కేంద్రాలలో ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నది.

కార్లు మోటారు, సైకిళ్ల బ్లాక్ మార్కెట్ నిరోధానికి చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

స్కూటర్ల ఉత్పత్తికై నూతనంగా స్థాపించనున్న సంస్థల ఏర్పాటుకు, ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థల ఉత్పాదక శక్తిని పెంపొందించడానికి సంబంధించిన దరఖాస్తులను పరిశీలించడానికై ప్రభుత్వం నియమించిన సంఘం నివేదిక ఒకవారంరోజులలో ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని భావిస్తున్నారు.

కార్లు, స్కూటర్లు తదితర వాహనాల విషయంలో జరుగుతున్న బ్లాక్ మార్కెట్ ను నిరోధించడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను గురించిన ప్రశ్నలకు నిన్న రాజ్యసభలో సమాధానంచెబుతూ పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈ విషయం తెలియజేశారు.

కొత్తకారును ఖరీదు చేయడానికి పర్మిట్ మంజూరుచేసేముందు, అతను ఆ కారు కారాన్ని భరించగలడా అనే విషయాన్ని పరిశీలించాలని శ్రీమతి రామచంద్ర సేథీ చేసిన సూచనను పరిశీలిస్తామని శ్రీ సంజీవయ్య చెప్పారు.

వివిధ వేళ్లతో ఒకవ్యక్తి ఆ రకం కార్లను ఖరీదు చేయడాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోంటున్నదని శ్రీ ఎం.ఎల్. ధారియా ప్రశ్నించారు.

కొత్తకార్లు ఖరీదుచేయడానికివర్గిట్లు మంజూరు చేయడానికి సంబంధించిన నిబంధనలను ఇటీవలచేసిన సవరణను పట్టి, కారు కొనదలచు కొన్న వ్యక్తి తాను నివసిస్తున్న ప్రాంతంలోగల మోటారు డీలర్సువద్దనే సమోదు చేయించుకోవాలని శ్రీ సంజీవయ్య తెలియజేశారు. ఈ విధంగా సమోదుచేసిన వేర్లను ఎవరైనా తనిఖీ చేయవచ్చును. ఈ నిబంధన ఉల్లంఘన జరిగినట్లు అధికారులకు తెలియజేస్తే ఉల్లంఘనచేసిన వారిపై తప్పకుండా చర్యతీసుకొంటామని ఆయన తెలియజేశారు.

ఈ కొత్త నిబంధన ప్రవేశపెట్టడానికి పూర్వం కొందరు వివిధ పేర్లతో, వివిధ డీలర్లవద్ద అనేక కార్లకోసం సమోదు చేయించుకోవడం జరిగియుండవచ్చునని శ్రీ సంజీవయ్య అంగీకరించారు అయితే ఇటువంటి గందరగోళం ఇక ముందు జరగడానికి వీలులేదని ఆయన తెలియజేశారు.

మోటారుకారు స్కూటర్లు ఇతర వాహనాల పంపిణీ, అమ్మకం కంట్రోలు నిబంధనల ప్రకారం ప్రతి డీలరూ ఖరీదుదార్ల ఆర్డర్లను సమోదు చేసుకోవాలని, వాహనాలను క్రమానుగత విధానంలోనే వారికి పంపిణీ చేయాలని శ్రీ సంజీవయ్య చెప్పారు

ఈ నిబంధనలక్రింద ఎవరుకూడా ఒక సంవత్సరంలో అనగా ఇనవరినుండి డిసెంబర్ లోగా ఒక వాహనం కంటే ఎక్కువగా ఖరీదుచేయడానికి వీల్లేదు అరగదనీ, ప్రత్యేక పరిస్థితులేవైనా ఉంటే ముందుగా సంబంధంగల అధికారులనుండి అనుమతి పొందవలసి ఉంటుందనీ ఆయన తెలియజేశారు.

ఈ నిబంధనలక్రింద కార్లు, లారీలు వాహనాలు రెండు సంవత్సరాలకు ముందుగానూ, స్కూటర్లు మోటారు సైకిళ్లు ఒక సంవత్సరానికిముందుగానూ విడుదలచేయడానికి వీలులేదని శ్రీ సంజీవయ్య వివరించారు.

ఏకచక్రేశ్వరుని ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు

బోధన్, ఫిబ్రవరి 18

ప్రవారిగోడ క్షేత్ర 33 అడుగుల దిగువన భూస్థాపితమై వున్న చరిత్ర ప్రసిద్ధికలిగిన ఈ ప్రాచీన శివాలయాన్ని 1959వ సంవత్సరంలో వెలికితీసారు. ఈ దేవాలయంలోని శివలింగం అపూర్వమైన త్రిగుణాత్మక ఆకృతిలో వున్నది. శివాలయం ప్రశాంత వాతావరణంలో నెలకొనివున్నది. ఆలయంభక్తభావాన్ని ఉద్దీపింపచేసే శిల్పసంపదలో తులతూగుతున్నది.

ఈ శివాలయం నిజామాబాదు జిల్లా బోధన్ ఏకచక్రపురంలో మక్కర్ నగర్ రైల్వేస్టేషన్ సమీపాన వున్నది. 1959 సంవత్సరంనుండి ఈ ఆలయంలోని దేవతా మూర్తిని దర్శించియనసరించడానికై వేలది యాత్రికులు భక్తులు బోధన్‌కు వస్తున్నారు ముఖ్యంగా శివరాత్రివంటి పర్వ దినాలలో పరిసర రాష్ట్రాలనుండి వెళ్ళుమంది యాత్రికులు రావడం కద్దు బోధన్ లోని శివాలయాన్ని పునరుద్ధరించడానికై సంపన్నులు భూరి విరాళాలు యిచ్చి తోడ్పడ్డారు.

శివాలయం పునరుద్ధరణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు వెల్లడించారు. ఏకచక్రపురం బోధన్‌లోని శ్రీ ఏకచక్రేశ్వరుని (శివుడు) ఆలయంలో ఈ నెల 14వ తేదీనుండి శివరాత్రి ఉత్సవాలు జరుగుచున్నవి ఈ ఉత్సవాలు 29వ తేదీ వరకు కొనసాగుతాయి.

అవినీతి నిర్మూలన కృషికి కవులు తోడ్పడాలి

పొన్నూరు సన్మానసభలో శ్రీ జాషువా ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేకరి)

పొన్నూరు ఫిబ్రవరి 18

కేంద్ర అకాడమీ అవార్డు పరిగ్రహీత ప్రముఖ తెలుగుకవి శ్రీ గుర్రం జాషువాకు పొన్నూరు ప్రజలు గత సోమవారం ఘనసన్మానం చేశారు.

జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మానసభకు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పేడూరు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులుతుమ్మల శ్రీరామమూర్తి కొండవీటి వెంకటకవి బొద్దులూరి నారాయణరావు అక్కల కోటయ్య కాను వెంగళరెడ్డి పొన్నూరు సమితి అధ్యక్షుడు శ్రీ పి.ఎ. ప్రసాదరావు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు

వద్యరచనలో శ్రీ జాషువా ప్రతిభను కొనియాడుతూ శ్రీ తుమ్మల సీతారామమూర్తి శ్రీ జాషువా పద్యరచన నూతన పంథా త్రొక్కినారని అట్టడుగున పడిపోయిన ప్రజల సమస్యలు బాధలు తెలిపేవ్యాజంతో ఖండకావ్యాలు రచించారనీ ప్రశంసించారు.

అవ్యోనసంఘం తరపున శ్రీ కాను వెంగళరెడ్డి, 1,116 రూపాయలు దుశ్శాలువను చందనశాంబూలాదులతో శ్రీ జాషువానుబహూకరించారు.

శ్రీ జాషువా తమ సమాధానంలో తనను గౌరవించినవారికి కృతజ్ఞత తెలిబుచ్చారు. తెలుగువారు నాపాటికి తీడిస్తున్నదనీ, దేశంలో అవినీతి పెరుగుతున్నదనీ లంచాలు తీసుకోవడం పెరిగిపోయిన్నీకవులు పిటమీద పూనుకొని కవిత్వంవ్రాస్తే యింత అన్యాయం పెరగదనీ అంటూ కవులు తక్షణం యీ కార్యక్రమం చేపట్టాలనిసలహాతెప్పారు.

శ్రీ కొత్తమాసు కృష్ణారావు వందన సమర్పణచేసారు.

పి. రాధాకృష్ణ మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఫిబ్రవరి 18

ఆంధ్రభూమి ప్రెస్‌లో జూనియర్ కంపోజిటరుగా పనిచేస్తున్న శ్రీ పి. రాధాకృష్ణ గతరాత్రి 2గంటలకు ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో మరణించారు కాలికి గాయంతగిలి విషపూరితమైనందువల్ల ఆయన కొద్దిరోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

పన్నీటి ఔషధ గుణం

సోఫియా, ఫిబ్రవరి 18

ఆంథోనీ డాంటోనీన్ కెటరల్ అండ్ హైపరీటీనిక్ తి జిప్రెటిస్—మటిపోటి జబ్బులకు పన్నీరు బాగా గుణం ఇస్తుందని డాక్టర్ జార్జ్ హిన్టన్, ఆయన సహోద్యోగులు, సెలిబ్రాల్ మెంటోపాలు తెలుగొన్నారు. ఈ పన్నీటిలో 0.05 తైలమూ, 0.85 శాతం సోడియం క్లోరైడూ వున్నాయి. వంటి కడుళ్ళలో చిగుళ్ళు బయటపడినప్పుడే ఈ చికిత్స ఇతర చికిత్సలకన్న బాగా పనిచేస్తుంది.

పరస్పర అంగీకార ఫలితంగా-ఆస్ట్రేలియా బ్రిటన్ ఫిన్లండ్, ఊగాస్లేవియా జపాన్ ఇరాక్ గ్రీస్, నార్వే, డెన్మార్క్, స్వీడన్ కెనడియా అర్జెంటైనా ఇటలీలోని దౌత్య ప్రతినిధి వర్గాలు రాయబారుల స్థాయికి పెంచబడినది.

గుజరాత్‌లో 1841 గ్రామాలలో మంచినీటి ఎద్దడి

అహమదాబాద్, ఫిబ్రవరి 18 (పిటిఐ)

గుజరాత్ రాష్ట్రంలోని 1 841 గ్రామాలలో మంచినీటికి కొరతగా ఉందని రాష్ట్రప్రభుత్వంజరిపిన పరిశీలన వల్ల తెలిసింది.

ఈ సమస్య 216 గ్రామాలలోమరీతీవ్రంగాఉంటుంది. ఈ గ్రామాలలో స్థానిక నీటిసరఫరా వనరులను అభివృద్ధిపరచడానికి ఏమాత్రం అవకాశం లేదు. అందువల్ల ఎడ్లబండ్లు, టాంకర్ల ద్వారా ఈ గ్రామాలకు నీరు సరఫరా చేయడం జరుగుతుంది.

గుజరాత్ రాష్ట్రమంత్రులు, సీనియర్ అధికారుల సమావేశంలో ఈ సమాచారం తెలియజేశారు.

కృత్రిమపు తోలు

సోఫియా, ఫిబ్రవరి 18

రేవు పట్టణంలోని పాంకేతికాభివృద్ధి కేంద్రంలో "పోలివినైల్ క్లోరైట్ లేస్" తో అనేక రకాల కృత్రిమపు తోళ్ళను సృష్టించారు. ఒక గుడ్డపైన అల్లిన పలె వున్న పదార్థాన్ని కప్పి ఈ కృత్రిమపు తోలును సృష్టించారు.

ఈ కృత్రిమపు తోలు పందితోలు కన్న అరు రెట్లుతేలిక. అయినా మన్నికలో పందితోలుకు ఏమాత్రం తీసిపోదు మరొక రకం కృత్రిమపు తోలుపై ఒక "పోలియురెథేన్ పొర" వున్నది ఈ పొరగాలిని గాని నీటినిగాని లోనికి రానీయదు.

"శ్వాసించగల" (గాలి అడ్డుదానికి వీలయిన) ఒక కృత్రిమపు తోలు సృష్టించడానికి ఇప్పుడు ఈ కేంద్రం ప్రయత్నిస్తూంది. ఇది అసలు తోలుకు తక్కువ క్రితిగా వుండగలదు.

ప్రజావాణి

సోమవార ఉపవాసవ్రత ప్రచారాలు- శోచనీయం

అయ్యా!

ప్రతి సోమవారం పొయంత్రం ఒక పూట మాత్రమేకాకుండా వారానికి మరో రోజు కూడా మామూలుభోజనం మానివేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించినదంటూ (ఆంధ్ర ఆహారమంత్రి) శ్రీసుబ్రహ్మణ్యం వెల్లడి చేయడం చాల హాస్యాస్పదగానూ, శోచనీయంగానూ ఉంది.

అంటే ప్రస్తుతం సోమవారం సాయంత్రం ఒకపూట భోజనంచేశాలోని ఎంతమంది ప్రజలు కేంద్రం ఆదేశానుసారం (ఉద్దేశానుసారం) మానివేశారు? ఇంకా మా హిందూదేశంలో గ్రామవాసుల శాతమే చాల అధికంగా ఉంది గ్రామాలలో అయితే ఆదునిక సోమవార (భోజన) వ్రతప్రభావము ఏ మాత్రమూ పడలేదని ఘంటాపథంగా చెప్పవచ్చు. పట్టణాలలో కూడా ఆహారాన్ని పొదుపు చేద్దామనే సదుద్దేశంతో సోమవారం ఉపవాసం చేసే మహానుభావులు మచ్చుకై కానరానంటే యిదార్థానికి ఇసుమంతయూ దూరంకాదు.

ప్రభుత్వం ఆహారోత్పత్తికి తగు ప్రయత్నాలను చేయాలి. అందులకై రైతులకు మనసావాచా కాయేనా తమ కర్మశాలల ద్వారా సహాయ చేయాలి. ఆహారోత్పత్తి అధికమవడానికి కారణమయ్యే భోచేపాడుతాటి యిరిగేషన్ ప్రాజెక్టులను సత్వరంగా పూర్తయేలా చూడాలి. ఇలాంటి విషయాల్లో శ్రద్ధ చూపకుండా విజయనగరంకాజాలని ఉపయోగకరహితమైన సోమవార ఉపవాస వ్రతప్రచారాలు గావించడం వల్ల ఏ విధంగానూ ఆహార సమస్య పరిష్కారం కాజాలదు. ఆహార సమస్య పరిష్కారం కాజాలకపోగా యిలాంటి సోమవార ఉపవాస వ్రతప్రచారాలు బూటకప్రచారాలుగా అర్థకరహితమైనవిగా మిగిలిపోతాయి. ప్రజానీకంలో అధికశాతం రైతులు, కూలీలుగదా! ఇలాంటి వారెందరు ఉపవాసముండి తమ ఎద్దు క్షిధర్మాన్ని పెరవేర్చి ఆహారాన్ని పొదుపు చేయగలరు?

కనుక కేంద్రప్రభుత్వం ఇలాంటి ఉపవాసవ్రత ప్రచారాలను మానుకొనవలసినదిగా అభ్యర్థించాను

ఎడ్లపల్లి జి. ఆర్. కె రెడ్డి

* * *

వేదశ్లోక పఠనంలో అపశబ్ద దోషాలు

అయ్యా!

కొంతకాలంనుండి కొన్ని రాజకీయ పార్టీలు తమ సభలలో ఉపన్యాసముల ఆరంభమునకూ, ప్రభుత్వ వారు జేసిన పాఠశాలల వంటి విద్యాలయముల లోనూ వేదములలోని "సహనావవతు, శన్నోమిత్రశ్శన్నవరుణః". వంటి శాంతి పాఠముల చదువడం ఆరంభించారు.

కాని వీరు ఆమంత్రములు స్వరయుక్తముగా. చదువవలెనని వేద మంత్రములు ఉదాత్తము అనుదాత్తము మొదలగు స్వరములు కలిగియున్నట్టివని అపస్వర ప్రవచనము చేయవినాశనానికి దోహదకరములని గుర్తించక, వేదాలుమేమూ చదువుతాము: అనే ఉల్లాసంతో వైదిక నియమములు-క్రమశిక్షణలను భంగం చేయుచున్నారు. వేదములు నాశనం కాకుండ రక్షింపబడుటకు వ్యాకరణ శాస్త్రమును సేర్వవలయును. వర్ణలోపవిభాగమ వర్ణవికారములు ఎరిగినవాడే వేదమును కాపాడగలడు. రహస్యం వేదానాం అధ్యేయం వ్యాకరణం లోపాగమ వర్ణవికారజ్ఞోహి సమ్యగ్వేదార్థవిదపాలయిష్యతి.... ఉదాత్తాను దాత్తస్వరిత భేదేన త్రివిధాః శేచవేదేద్రష్టవ్యాః" అని అదిశబ్దజాత పాణిని శాసించివాడు.

కనుక, మన వేటి జాతీయ విమానులూ జాతీయ సంస్కృతి ఉద్ధరణా ప్రబోధకులూ నాయకులూ అయినవారు మనస్ఫూర్తిగా భారతీయ వేదశాస్త్రములలో విశ్వాసమూ భక్తి యుండిన వారైన యెడలఆవేదశాస్త్రములు అదేశించిన లోకశ్రేయోదాయకములైన ఆదేశములను విధ్యుక్తం చి గౌరవించవలసియున్నది. పాణిని మహర్షి తన వ్యాకరణ సూత్రములలో "పారస్వతిం- యాజ్ఞికాః పఠంతి" అహిభాగ్నిః అవశబ్దం ప్రయుజ్య ప్రాయశ్చిత్తీయాం సారస్వతిమిష్టిం నిర్వపేత్ ఇతిప్రాయశ్చిత్తీయామా భూ మేత్రి ధ్యేయం వ్యాకరణం." అనగా అపశబ్దమును ప్రయోగించినచో దాని పాపపరిహారముగాప్రాయశ్చిత్తముగా "సారస్వతేష్టి". అనగా సారస్వతేష్టి అనెడి యజ్ఞమును చేయవలయును అని తెలుపుచున్నారు.

ఈ రాజకీయ నాయకుల కారణంగా ఇటువంటి ప్రాయశ్చిత్తములను ప్రజలు రోజు చేసుకోవలసిన దుస్థితి రాకుండ, టైపు ఈ పెద్దలు వేదపండితుల వద్ద ఆ వేదమంత్రములను పాఠం చెప్పించుకొని నేర్చుకొనిగాని లేక నోటికి వచ్చినట్టు వేదశబ్దమీద పాడకుండ నిరిమించుకొనిగాని వేదమాత గౌరవమును భారతదేశం శ్రేయమును కాపాడు కోవలసిందిగా ద్వారా ప్రబోధించగలరని ప్రార్థించుచున్నాను.

గద్వాల జి.వి.కె. ఆంగీరస

* * * *

గ్రామాలలో బియ్యం బ్లాక్ మార్కెట్టు

అయ్యా!

ప్రభుత్వం పట్టణాలలో రేషనింగ్ ప్రవేశపెట్టి, ఆహారాన్ని సమృద్ధిగా సరఫరా చేయాలని శీఘ్రప్రయత్నం చేస్తోంది రేషనింగ్‌గాని చౌకడిపోలుగాని లేని ప్రాంతాలవారుఅన్నిటికన్నా ముఖ్యమైన ఆహారాన్ని ఎంతటికై కాపెట్టి దొక్కనీవుకొనాలని ప్రయత్నించడంనివాలు.

ఇదేఅదనుగా పల్లె ప్రాంతాల వ్యాపారవర్గాలు బాహాటంగా బియ్యం బ్లాకు వ్యాపారం కొనసాగిస్తున్నారు. రోడ్లప్రక్కనున్న గ్రామాలపైకి, అధికారులదృష్టిపోతుంది. కాని ఎటువంటి ప్రయాణ సౌకర్యాలులేని ప్రాంతాలకు అధికారులు ఎప్పుడొకానికారు. అందువలన వర్తక శ్రేష్టులు నిరపాయంగా, వారి కార్యక్రమం నేరవేర్చుకొంటున్నారు. తత్ఫలితంగా గ్రామ ప్రజలకు బియ్యం లభించడంలేదు.

ప్రభుత్వాధికారులు. గ్రామీణ ప్రాంతాలప్రజలకుకూడా, సరిగ్గా ఆహారములభించేట్లు చూడవలసిందిగావిజ్ఞప్తి చేస్తున్నాము.

పాతిరెడ్డిపల్లె.

శ్రీ రామోజు రామానుజం

లక్ష్మీనరసయ్య

* * *

గుత్ప వద్ద ఆర్. టి.సి బస్సులు ఆపాలి

అయ్యా.

మా గ్రామం గుత్ప. ఇది నిజామాబాద్ తాలూకాలో ఉంది నిజామాబాద్, కరీంనగర్ రోడ్డుకు రెండుమైళ్ళ దూరంలో ఉంది. గుత్ప ఆర్. టి. సి. బస్సుస్టేజీ కాదు. ఇక్కడి చుట్టు ప్రక్కల రెండు, మూడు గ్రామాల ప్రజలు బస్సుకోసంవస్తారు. ఈ రోజుల్లో స్టేజీలలోనే బస్సులను ఆపడం లేదు, కండక్టర్లు. ఇక స్టేజీలేనిచోట ఆపడమనేది కేవలం దయాధర్మాల మీద ఆధారపడి ఉంది రోడ్డు ప్రక్కన హోటల్ గాని, ప

సిమెంట్ సరఫరా సంతృప్తికరమని సోమాని ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ.)

గత కొలారంభంలో సిమెంట్ పై కంట్రోలు ఎత్తి వేసినప్పటిమండి సరఫరా పరిస్థితి ఎట్టి ఇబ్బందులు తలెత్తని సిమెంట్ ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. డి. సోమాని నేడు ఇక్కడ పత్రికాగోష్ఠిలో తెలియజేసారు.

ఎవరినుండి ఇందుకు సంబంధించిన ఫిర్యాదులు రాలేదని శ్రీ సోమాని చెప్పారు.

మొత్తం ఉత్పత్తిలో సగం ప్రభుత్వ అవసరాలకు సరఫరా చెయ్యాలనిలోగడ ఒక అంగీకారానికి రావడం జరిగిందనీ, ఇప్పుడు అంతకుమించి సరఫరా చేస్తున్నామని సంఘం అధ్యక్షుడు అన్నారు. అమువరిశ్రమలకు పెద్ద పరిశ్రమలకు అవసరమైనవరుకును, ప్రజా సంస్థలకు కావలసిన సరుకును ప్రజలకు కావలసిన మొత్తాలను కూడా పరిశ్రమ సరఫరా చేయగలుగుతున్నదని ఆయన అన్నారు, ఐతే మొత్తం మీద ఉత్పత్తి నేటి అవసరాలకు చాలడం శ్రమనీ, మరికొంత కాలానికిసిమెంట్ పుష్కలంగా లభించగలదనీ ఆయన చెప్పారు.

అంతర్జాతీయ కళా పదర్శనం నగరంలో ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18

సైఫాబాద్‌లోని ప్రభుత్వలలితకళల కాలేజీలో యీ నెల 20వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు అంతర్జాతీయ కళా ప్రదర్శనం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ, న్యూఢిల్లీలోని అఖిల భారత లలితకళల కేంద్రసంస్థ ఆధ్వర్యంలో యీ ప్రదర్శన జరుగుతుంది కేంద్ర లలితకళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ ముల్క్‌రాజ్ ఆనంద్ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు.

రెవెన్యూమంత్రి సూచన

(1వ పేజీ తరువాయి)

పనుకు చర్యలు గైకొనాలని ప్రతి ఎ.ఆర్. ఎ.సి. సమావేశంలో తీర్మానాలు ఆమోదిస్తారు సబ్సిడీ, రుణసహాయంతోపంతకు దరఖాస్తులు పరిశీలనకు మూలుగుతున్నాయని పేదరైతులు గ్రామీణ ప్రాంతాలలో పర్యటనకు వెళ్ళిన మంత్రులకు ఫిర్యాదులు చేస్తారు. అధికారులేమో అది పరిషత్తులకు సంబంధించిన విషయం అంటారు. ఈ మాటల భావాన్ని సమీక్షల అధికారులు సరైన అర్థంలో గ్రహించినపుడు పరిస్థితులు సరైన దారికి రాగలవని వ్యవసాయ శాఖ మంత్రి అన్నారు.

హైదరాబాద్ జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ భోజ్ రెడ్డి అతిథులకు స్వాగతం చెబుతూ, ఈ పథకం వ్యవసాయ దారులకు విశేష ప్రయోజనం చేకూర్చ గలదని చెప్పారు.

వ్యవసాయ శాఖ డైరెక్టర్, డాక్టర్ టి. వి. రెడ్డి, ఈ పథకం వివరాలను తెలుపుతూ యంత్ర పరికరాల సహాయంతో బావుల త్రవ్వకానికి 28 యూనిట్లను రాష్ట్రప్రభుత్వం పేర్కొనినదనీ, ఇందులో 15 యూనిట్లు రాయలసీమ జిల్లాలకు, తక్కిన 13 యూనిట్లు తెలంగాణా జిల్లాలకు ప్రత్యేకించారని చెప్పారు. యంత్ర పరికరాల సహాయంతో బావుల త్రవ్వకం తక్కువ ఖర్చుతో తక్కువ కాలంలో పూర్తి కాగలదని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రికి నిజామాబాద్ జర్నలిస్టుల విజ్ఞాపన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు ఫిబ్రవరి 18

స్థానిక పత్రికా రచయితలు ప్రయోజనాలు గుండాచారి బి గలగా రెడ్డి, రషీద్ అన్వారి ఇబ్రాహిం అలీక్, మహ్మద్ యూసుఫుద్దీన్ తబ్రమ్ పరిడ్డి యం. ఎ. రషీద్ సయ్యద్ అన్వారుల్లా, నూర్పేనీ ఖాదరీ (షక్కర్ నగర్) ఎన్. రాజాగౌడ్ (కామారెడ్డి) రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిని ఈ నెల 15వ ఇక్కడ కలుసుకొని ఒక మెమొరాండాన్ని అందచేశారు.

కౌకుంట్ల కాల్వుల సంఘటనపై న్యాయ విచారణకై అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నికింద రాబాదు, ఫిబ్రవరి 18

నికింద రాబాదు డివిజనలో కాల్వల యానికి చెందిన జాతీయ రైతు సంఘర్ సంఘ సభ్యులు కౌకుంట్ల కాల్వులలో మరణించిన రైతుల కాల్వు హ్యామి మృతికి సంతాపం ప్రకటించారు.

ఈ కాల్వుల సంఘటనపై న్యాయ విచారణ జరుపించాలని విజ్ఞప్తి చేశారు.

70 దేశాలతో బల్గేరియా దౌత్య సంబంధాలు

సోఫియా, ఫిబ్రవరి 18

బల్గేరియన్ జాతీయ-అసెంబ్లీ ప్రెసిడియం అధ్యక్షుడికి 70 దేశాల రాయబారులు తమ అధికార పత్రాలను సమర్పించారు.

1878లో ఆటోమాన్ పాలనను-అంతమొందించి స్వాతంత్ర్యం పొందగా బల్గేరియా - రష్యా బ్రిటన్, ఇటలీ, రుమానియా, టర్కీ ఫ్రాన్స్‌లతో 1879 లోను-బెల్జియం, గ్రీసులతో 1880లోను అమెరికాతో 1897లోను - ఇరాన్‌తో 1908లోను - ఈజిప్టుతో 1908లోను నెదర్లాండ్స్‌తో 1909లోను-స్విడెన్‌తో 1914లోను-స్విట్జర్లాండ్‌తో 1915లోను ఫిన్లాండ్‌తో 1918లోను, అస్ట్రియా హంగేరీతో 1919లోను - హంగరీ, చెకోస్లావేకియా, యుగోస్లావియాలతో 1920లోను దౌత్యసంబంధాలు ఏర్పరచుకున్నది.

రష్యాలో 1934లో ఏర్పరచుకొన్న సంబంధాలు రెండవ ప్రపంచ యుద్ధకాలంలో తెగిపోగా ఆ యుద్ధం తర్వాత 1945లో పునరుద్ధరింపబడినవి

కజాఖ్యాన్, లిబియా, ఐస్‌లాండ్‌తో 1963లోను కెన్యా, సైప్రియా ఉగాండా, కోర్డాన్ బురుండి కాంగో (బ్రెజివిల్)లతో 1964లోను చిలి పాకిస్తాన్‌లతో 1965లోను సంబంధాలు ఏర్పరచుకుంది. 1962 నుండి 11 కొత్త దేశాలతో సంబంధాలు ఏర్పడినవి.

చిన్నతరహా పత్రికల స్థాయి సంఘం

హైదరాబాద్ ఫిబ్రవరి 17 (పి టి ఐ.)

అఖిలభారత చిన్న మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులసంఘస్థాయి సంఘం యీ నెల 28వ తేదీన గుంటూరులో సమావేశమౌతుంది.

దిగుమతి చేసుకున్న న్యూస్‌ప్రింటు బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికిగట్టి చర్యలు, చిన్న వార్తా పత్రికలపై దినపత్రికల కమిషన్ నివేదిక అమలుపరచడవంటి అంశాలపై పరిశీలన జరుగుతుందని నేడు జరిగేసేన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

నాగార్జున కొండ, నాగార్జునసాగర్ హైదరాబాద్, పర్యటన అనంతరం మద్రాస్ బెంగుళూర్, ఎల్లూరులతో లిలేవ్రాడంకూడా వెళ్ళి వార్తా పత్రికల సంపాదకులతో చర్చలు జరపాలని ప్రతినిధివర్గం ప్రతిపాదించినది.

కేంద్ర విశ్వవిద్యాలయ ప్రతిపాదనపై విద్యా కమిషన్ పరిశీలన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18 (యు ఎన్ ఐ)

కేంద్ర విశ్వవిద్యాలయాలను వెలకొల్పు సమస్యను పరిశీలి చవలసిందిగా కేంద్రప్రభుత్వం విద్యాకమిషన్‌ను కోరినది

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నివేదికను పురస్కరించుకుని ఇలా చేశారు.

రాజ్యాంగంప్రకారంవిద్యప్రధానంగా రాష్ట్రాలకు సంబంధించిన విషయం.

విద్యాసంస్థల విషయమై కొంతకాలంక్రితం విద్యామంత్రిత్వ శాఖ వ్యాయశాఖను ఒకసలహా అడిగినది. రాజ్యాంగంలోని 63వ పరిచ్ఛేదం ప్రకారం యూనివర్సిటీలో సహా ఉన్నత విద్యాసంస్థ దేనినైనా జాతీయ ప్రాముఖ్యం సంస్థగా ప్రకటించడానికి పార్లమెంటు కుహక్కు కలదని వ్యాయమంత్రిత్వశాఖ అభిప్రాయపడినది.

వాణిజ్యభూమి

సౌత్ ఇండియా విస్ కోజ్ షేర్ల ధర పెరుగుదల

మద్రాసు, ఫిబ్రవరి 18

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందకొడిగా సాగి పేరాలు క్లియర్డు జాబితాలోని మూడు కంపెనీల వాటాలలో మాత్రమే జరిగాయి.

సాటిన్స్‌లో బ్లూ మౌంటెన్స్ వాటాలధర ఒకపైసా పెరియకరమలై వాటాలధర 8 పైసలు తగ్గాయి

చెక్ స్టయిల్స్ జాబితాలోని సౌత్ ఇండియా విస్‌కోజ్ వాటాలధర మరో 1-50 పెరిగింది.

ముగింపుధరలు (ఫిబ్రవరి 18)

వాయిదా జాబితా:-

దక్కన్ సుగర్స్ 6-60, బ్లూమౌంటెన్స్ 1-99, కొచ్చిన్ మలబార్స్ 6-75 కజాబిలేటెడ్ కాఫీ 27-00, ఫ్రాక్టర్ ల్యాని బ్యాలీ 8-12 పెరియకరమలై 8-82 లక్ష్మి 114-60, మదురై 28-50సౌత్ ఇండియా విస్‌కోజ్ 110-00 తిరుమ్మూరుటెయార్స్ 16-00, అబ్బాయి నిమియమ్ ఇండస్ట్రీస్ 18-50, అశోక్ లీల్యాండ్స్ 5-68. బాల్మియానిమెంట్ 11-90, ఇండియా సిమెంట్స్ 4-90 మెట్టూర్ కెమికల్స్ 11-25, నగదుజాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985\98-00 4 1/2 శాతం(1986)99-99 మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 92-60, 4 1/4 శాతం(1972) 88-00. 4 1/2 శాతం(1974) 87-50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 145-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 187-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-87.

మగర్స్:-ఆంధ్రా 10-70, కాసెర 84-25, ఇ.ఐ.డి. 27-50. కె.పి.సి. 20-50, మైసూరు 16-25.

రబ్బర్స్:-కైలాస్ 5-05, మలంకరా 18-12, రాజగిరి 27-25, కైకుదం 34-20.

టీ:-దేవషోలా 28-50, హైరేంజియా 13-12, హైల్యాండ్ 14-52 బాన్‌సుళి 24-75, పాల్కహైడ్ 22-72, పీర్ మేడ్ 28-25, యునైటెడ్ నీలగిరి 20-50.

కాఫీ: - కాఫీల్యాండ్స్ 18-70. కాకేంద్ర 11-75.

టెక్ స్టయిల్స్:- కెంగుటూరు టెక్స్ 218-00, బకింగ్ హామ్స్ 216-00, కోయంబత్తూరు కాటన్ 145-00, కోయంబత్తూరు మిల్స్ 175-00 ధనలక్ష్మి 172-00, మెట్టూరు 179-00 ప్రీమియర్ 248-00 రాజలక్ష్మి 68-00, శాసంత 185-00 వెంకటేశ్ 184-00.

సిమెంట్స్:- పరిస్పా 10-25.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 6-45, తిరుపాన్కూరు కెమికల్స్ 17-62,

ట్రాన్స్పోర్టు:- స్టాండర్డ్ మోటార్స్ 10-00, ట్యూత్ ఇన్వెస్ట్‌మెంట్స్ 158-00.

మిశ్రమజాబితా,- బిన్నీ 252-00, కార్బొరండమ్ 165-20, మద్రాసు రబ్బర్ 8-00. ప్యారిస్ కన్జ్యూమర్ 2-68. రాలీ ఇండియా 114-00 టెక్స్‌టూల్స్ 95-00. యునైటెడ్ బ్రెవరీస్ 18-20 వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 165-00.

బొంబాయి మార్కెట్లు

బొంబాయి. ఫిబ్రవరి 18

మహా శివరాత్రి పండగ కారణంగా బొంబాయిలోని అన్ని మార్కెట్లు నేడు మూసి ఉన్నాయి

యూనిట్ రేటు

బొంబాయి ఫిబ్రవరి 18

రేపటిరోజున (19వ తేదీ)యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అమ్మకపు ధర 10-15.

తిరిగి కొనుగోలు ధర 10-00,

పంజాబ్‌లో విత్తనాల ఉత్పత్తి క్షేత్రం

చండీగఢ్, ఫిబ్రవరి 18 (పి.టి ఐ)

విత్తనాల క్షేత్రాలను వెలకొల్పే నిమిత్తం స్పెషలిస్టులు సరులసంగమ స్థలమైన హరికేవద్ద పదిహేనువేల ఎకరాభూమిని కేంద్ర ప్రభుత్వానికి కౌలుకుఇవ్వాలని పంజాబ్ ప్రభుత్వ నిశ్చయించినది

ఎరువుల కార్పొరేషన్ అధికారి శాంతి స్వరూప్ మరణం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

ఎరువుల కార్పొరేషన్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శాంతి స్వరూప్ నేటి పాయింట్రాల్ వెల్లింగ్టన్ ఆస్పత్రిలో మరణించారు.

గత మంగళవారం ఉదయం పాలం విమానాశ్రయంవద్ద కూలిన కారణంగా విమానంనుండి కైటపడటానికి ప్రయత్నిస్తూ శ్రీ శాంతి స్వరూప్ గాయపడ్డారు.

సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో స్వేచ్ఛావాణిజ్యానికిఅవకాశం

యుగోస్లావియా ఆర్థిక నిపుణుని అభిప్రాయం

బొంబాయి ఫిబ్రవరి 18 (పి టి ఐ)

సోషలిస్టు ఆర్థిక వ్యవస్థకు, ప్రత్యక్షంగా ప్రభుత్వం సంబంధం పెట్టుకోవడం కన్న, దోపిడి విధానాలను పోకడలను అరికట్టడంవ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తుల ద్వారా ఆదాయం పెంచుకోవడం ముఖ్యమని భారత దేశంలోని యుగోస్లావియా రాయబారి, సుప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ రాడివోజ్ ఉపాధిక్ పేర్కొన్నారు

తన స్వదేశం (యుగోస్లావియా)లోని సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగంలోను పారిశ్రామిక రంగంలోను కూడా స్వేచ్ఛా వ్యాపారం పని చేస్తున్నదని ఆయన చెప్పారు. గిరాకీ సరఫరా సూత్రాలు వర్తించే మార్కెట్ ఎచ్చాలాపే ఏటి ఎక్కువ ఉత్పత్తి చేయాలి. ఉత్పత్తి సమర్థవంతంగా జరుగుతున్నదా అని నిర్ణయించడం జరుగుతుంది. పోటీ ఎక్కువైతే కొద్ది నాణ్యతగల వస్తువుల ఉత్పత్తి పెరుగుతుందని ఆయన చెప్పారు. నేడిక్కడ పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ ఉపాధిక్ పై విధంగా అన్నారు.

సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో స్వేచ్ఛా వాణిజ్యం జరగకూడదని నేడు, సోషలిస్టు ఆర్థిక విధానంలో ఒక వ్యక్తి మరొక వ్యక్తిని దోచుకోవడానికి అవకాశం ఇవ్వకపోవడమే ప్రధానం అని రాయబారి అన్నారు

సహకార పద్ధతిని వ్యవసాయం చేయడంవల్ల కలిగే లాభాలను ఆయన వివరించారు.

అత్యవసర పరిస్థితి రద్దు చేయించడానికి సెతల్వాడ్ ఉద్యమం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు. ఎన్. ఐ)

అత్యవసర పరిస్థితిని రద్దు చేయించడానికై ప్రముఖ పౌరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేటట్టు మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎమ్. సి. సెతల్వాడ్ ఒక ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నారు.

విజ్ఞాపన పత్రాన్ని ప్రధానికి, రాష్ట్రపతికి సమర్పించడం జరుగుతుంది

ప్రజలలో అత్యవసర పరిస్థితికి వ్యతిరేక భావం ప్రబలుతున్నందున, దీనిని ప్రజల పట్ల జాలా కాలమైనందున తొలగించడానికి ఇది సమయమని, దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖుల చేత సంతకాలు పెట్టించి రాష్ట్రపతికి, ప్రధానికి ఈ విజ్ఞాపన పత్రాలను పంపించగలమని శ్రీ సెతల్వాడ్ పలువురికి లేఖలు వ్రాసారు.

కొత్తరకం వరిసాగు ప్రవేశపెట్టడంలో రైతుల ఇబ్బందులు

రాజేంద్రనగర్ సభలో మంత్రి సుబ్బారెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 18

సమగ్రంగా పరిశోధన జరపకుండానే కొత్త వ్యవసాయ పద్ధతులను తమపై బలవంతంగా రుద్దడాన్ని రైతులు వ్యతిరేకించాలని వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ.పి. సుబ్బారెడ్డి అన్నారు.

రాజేంద్రనగర్ లోని వ్యవసాయ పరిశోధనా సంస్థలో నిన్న కర్షక దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. వ్యవసాయోత్పత్తులను పెంచాలనే ఆతుర్దాలో ప్రస్తుతం ప్రచారంచేస్తున్న కొత్తరకం వరి సాగులను చేపట్టడంలో ఎదుర్కోవలసి వచ్చే ఇబ్బందులను గూర్చి ఆయన ప్రస్తావించారు.

కొత్త రకంవిత్తనాలు ఎక్కువదంటనిచ్చే మాట నా స్వప్నమేకాని వాటికి ఎక్కువ మొత్తంలో ఎరువులను వాడవలసి ఉన్నదని ఆయన అన్నారు.

పి.ఎల్. 480 ఒప్పందం క్రింద అమెరికా నుండి మొక్కజొన్న దిగుమతిలేకపోవడంవల్ల రాష్ట్రంలోని రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు.

భూకమతాల పరిమితి నిర్ణయించడం పట్ల ఆందోళన చేయవలసినదిగా రైతులకు ఆయన సూచించారు పట్టణాలలోని ఆదాయంపై పరిమితి విధించకుండా భూకమతాలపై పరిమితి విధించడంలో అర్థం లేదని ఆయన అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యక్షులు శ్రీ ఆ. పుల్లారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తులను పెంచవలసిన అవసరాలను వివరించారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ టి. వి. రెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు

రెండు నౌకల గల్లంతు

బొంబాయి, ఫిబ్రవరి 18 (యు ఎస్ ఐ)

అక్షదీవులకు వెళ్ళివస్తుండే రెండు నౌకలు గల్లంతైనట్టు ఇక్కడ తెలియవచ్చినది ఈ నౌకలు సరకులను రవాణా చేస్తుంటాయి. ప్రయాణీకులను తీసుకు వెళ్ళడానికి కూడా ఉపయోగపడుతుంటాయి.

లోక్‌సభా నాయకుని విధులపై సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 యు ఎన్ ఐ

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నియమించిన ద్విసభ్య సంఘం ప్రభుత్వ చీఫ్ విప్, సభానాయకుడు నిర్వహించవలసిన విధులగూర్చిస్థూలంగా కొన్ని సూచనలను రూపొందించినట్టు తెలుస్తున్నది.

న్యాయశాఖా మంత్రి శ్రీ జి. ఎస్. పాఠక్, విద్యామంత్రి శ్రీ ఎం. సి. కాగ్లా యీ ద్విసభ్య సంఘంలో సభ్యులు

సభా కార్యక్రమాన్ని నిర్ణయించవలసినది సభానాయకుడేనని వారు సూచించినట్టు తెలుస్తున్నది.

2086 కోట్ల పెట్టుబడితో వార్షిక ప్రణాళిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18 (పి. టి ఐ)

1966-67వ సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళిక పెట్టుబడి 2086 కోట్ల రూపాయలు ఉండగలదని భావిస్తున్నారు. వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలకు, ఇతర రంగాలలో వెనుకబడిపోయిన పథకాలను పూర్తి చేయడానికి వార్షిక ప్రణాళికలో ప్రాధాన్యం ఉంటుంది

వార్షిక ప్రణాళికను వచ్చే నెల పా3 మెంటుకు సమర్పిస్తారు.

2086కోట్ల పెట్టుబడిలో కేంద్రప్రభుత్వ అధ్యర్యంక్రింద అమలు జరిగే పథకాలకు 10 95 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరిపే పథకాలకు 931 కోట్లు ప్రత్యేకించడం జరుగుతుంది. కేంద్ర పాలిత ప్రాంతాలలో పథకాల అమలుకు 60 కోట్లు కేటాయిస్తారు.

వార్షిక ప్రణాళిక పెట్టుబడి గత సంవత్సరం ప్రణాళిక వర్తమాన సంవత్సరం ప్రణాళిక పెట్టుబడికంటె తక్కువగా ఉన్నప్పటికీ, వ్యవసాయ రంగం క్రింద కేటాయింపును 336కోట్ల రూపాయలకు హెచ్చించారు.

ఇతర రంగాలకు కేటాయింపు ఈ క్రింది విధంగా ఉంటుంది ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి-469 కోట్లు, పరిశ్రమలు ఖనిజాలు-629 కోట్లు రవాణా, కమ్యూనికేషన్లు- 484 కోట్లు. సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు 298 కోట్లు, ఇతర కార్యక్రమాలు 20కోట్లు.

త్రివేంద్రంలో ఐదుగురు ప్రదర్శకుల అరెస్టు

త్రివేంద్రం ఫిబ్రవరి 18 యుఎన్ ఐ

ప్రతిపక్షాల సమర సమితికనలంటీర్లు, ఐదుగురు నేటి ఉదయం ఇక్కడి సచివాలయం ముందు పికెటింగ్ జరిపి అరెస్టయినారు

గత 12 రోజులుగా ఉద్యమితి తీవ్రతరమైన ఆహారోద్యమంకొనసాగిస్తోంది. పరిస్థితినిసమీక్షించడానికి సమితి కార్యాచరణ సమితి నేటి మధ్యాహ్నం సమావేశం కాబోతోందని సమితి వర్గాల ద్వారా తెలియవచ్చింది

నేటి మధ్యాహ్నం ఇక్కడికిరానున్న గవర్నర్‌ను కలుసుకోవాలని కూడా వీరు ప్రయత్నిస్తున్నారు.

సోవియట్ యూనియన్ ఆరోపణపై జపాన్ ఖండన

టోక్యో, ఫిబ్రవరి 18 (ఎ.పి.)

వియత్నామ్ విషయంలో అమెరికాకు జపాన్ సహాయం చేస్తున్నదని సోవియట్ యూనియన్ చేసిన ఆరోపణను జపాన్ ప్రభుత్వం నేడు ఖండించింది.

ఇండియాకు ఫ్రాన్స్ నుండి పాలపొడి

పారిస్, ఫిబ్రవరి 18 (ఎఎఫ్‌పి)

కరువు సమస్యను పరిష్కరించడంలో భారత దేశానికి సహాయపడటానికి గాను ఫ్రాన్స్ నీ వేల టన్నుల పాలపొడిని, నూరుటన్నుల గ్రీము పోషకాలను పంపిస్తున్నది

మార్చి 29 నుండి జూన్ 30 లోగా ఈ పాలపొడిని సరఫరా చేస్తారు.

మనదేశంలో బాలల కోసం పాలపిండి

బొంబాయి ఫిబ్రవరి 18

ఇటలీనుండి మనదేశంలో పిల్లలకోసం పదివేల టన్నుల పాలపిండి నేడుఇక్కడికి చేరినట్టు తెలుస్తున్నది.

ఇటలీలోని "లాస్టాంపా" అనే ఒక ప్రముఖ పత్రిక ఈ సమాచారమిని పంపించింది.

ఆహార అలవాట్లను మార్చుకోవాలని ప్రధాని సూచన

వచ్చే సంవత్సరం దేశానికి గడ్డుకాలం కాగలదని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (పి.టిఐ.)

స్వాతంత్ర్యానంతరం అన్ని సంవత్సరాల కంటె వచ్చే సంవత్సరం మన దేశానికి అతి క్లిష్టమైన కాలం కాగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు అన్నారు. దేశం ఎదుర్కొంటున్న ప్రధానసమస్య ఆహార సమస్య అని ఆమె చెప్పారు

రఫీ అహ్మద్ కిద్వాయ్ 71వ జయంతి సందర్భంగా ఇక్కడ ఏర్పాటైన బహిరంగసభలో శ్రీమతి ఇందిరా గాంధీ ప్రసంగిస్తూ, ఆహార సమస్యా పరిష్కారానికి సంబంధించిన విషయమని ఏదో ఒక ప్రాంతానికి చెందిన సమస్య కాదని అన్నారు.

ఆహార పరిస్థితిని ఆధారంగా చేసుకొని కేరళలో జరుపుతున్న ఆందోళనను ప్రధాని ఖండించారు. ఇటువంటి పద్ధతులవల్ల ప్రభుత్వం లొంగిపోదని ఆమె చెప్పారు.

పంటకుపంటకు మధ్యకాలంలో ఆహార విధానాన్ని మార్చడమంటే సాధ్యం కాదనీ, దిగుమతి చేసుకునే ధాన్యం గరిష్ఠ పరిమాణాలకు ఉపయోగపడే విధంగా చూడాలనీ, ప్రజలు తమంతట తాము నిర్బంధాన్లుచేసుకోవడానికి ప్రయత్నించాలని శ్రీమతి ఇందిరా గాంధీ చెప్పారు.

ఆహార అలవాట్లను మార్చుకోవడం పరోక్షంగా చెప్పించడం మానుకోవడం అవసరం కంటె ఎక్కువ కొనడం విరమించడం ద్వారా ప్రజలు ప్రభుత్వంతో సహకరించవచ్చునని ఆమె చెప్పారు.

పట్టణ ప్రాంతాలలోని ప్రజల కొనుగోలుశక్తి ఎక్కువగా ఉన్నందువల్ల, ఆహార ధాన్యాలను గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు తరలించడం జరుగుతున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆహార కొరత ఏర్పడకుండాప్రభుత్వం చూడాలని ఆమె చెప్పారు.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం సేనల ఉపసంహరణ

ఉథాంట్ వివరణ

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, ఫిబ్రవరి 18 (రాయిటర్)

పోరాటం ప్రజ్వలనకు పూర్వం గత ఆగస్టు 5వ తేదీనాటికి భారత-పాకిస్తాన్ సైన్యాల ఉపసంహరణ కార్యక్రమం ప్రకారం సాగుతున్నదని, ఎట్టి పేలీలు లేవని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు.

గత నెలలో తాష్కెంట్ ఒప్పందంలో అంగీకరించిన విధంగా సేనల ఉపసంహరణ యీ నెల 25వ తేదీకి పూర్తికావలసి ఉన్నది.

జనవరి 28వ తేదీనుండి పోరాట విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన సంఘటన లేవీ జరగలేదని థాంట్ అన్నారు. అక్రమిత ప్రాంతాలలో దోపిడీలు దహనాలు వంటి సంఘటనలు జరిగాయని వాటిపై చర్య తీసుకుంటామని స్థానిక సైనికాధికారులు వాగ్దానం చేశారని థాంట్ చెప్పారు.

ఆక్రాకు కొత్త హైకమిషనర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

ఇంతవరకు బుడాపెస్ట్‌లోనున్న రాయబారిగా ఉంటున్న శ్రీ కాంతిలాల్ విఠల్ భాయ్ పటేల్‌ను ఆక్రాలో మన హైకమిషనర్‌గా నియమించారు.



అమూల్ వెన్నతో ఇంటి వంటలు అతి రుచికరం.

Amul PASTEURISED BUTTER



అమూల్ వెన్నతో పిండి వంటలు చేయవచ్చునని తెలుసుకొన్నవెంటనే ఆనందపరవళులుగుడుతుంది. అమూల్ వెన్నతో వండిన పదార్థం కరిగే కమ్మని మధనను ఆనందంగా ఆస్వాదించండి— అమూల్ వెన్నతో తేలికగా, విస్కట్లను తయారు చేయండి మరియు హోమ్ డ్రై, మూర్ డ్రై వండండి. జ్ఞాపకముంచుకోండి అమూల్ వెన్నతో వండిన ప్రతి పదార్థమూ అధిక పుష్టికరం కూడా. శుద్ధమైన, కాచి మీగడతో గూడిన అమూల్ వెన్న అయిదుగంటలలోపే పాంధ్ర నుండి వెన్న ప్యాకెట్లగా రైలు యందు పంపి తయారు చేయబడినది. శక్తివంతమైనది— పెరిగే పిల్లలకు చాలా ముఖ్యమైన ఎ. డి. మరియు ఎ విటమిన్‌లను గలిగియున్నది.

డ్రైలో అవుడే... తయారైన శుద్ధ క్రీమ్...

అమూల్ వెన్న

అమూల్ మీ ఆహారమందు తరుకి అమూల్యమైన అధిక పుష్టికరమగు మంచి ఫలితమును కలిగించుచున్నది.

కైరా కో-ఆప్. ఉత్పత్తి—అమూల్యమైనది.

కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్కు- ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్.

CAS/KMP. 32 TEL

వియత్నామ్ యుద్ధానికి నిధుల హెచ్చింపు

అమెరికా ప్రతినిధుల సభ ఉపసంఘ ఆమోదం

వాషింగ్టన్ ఫిబ్రవరి 18 (రాయిటర్)

అమెరికా ప్రతినిధులసభ సాయుధ సిబ్బంది వ్యవహారాలసంబంధియత్నామ్ యుద్ధంకోసం అదిక నిధులకై ప్రెసిడెంట్ జాన్సన్ చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ ఆయన అడిగిన దానికంటె అధికమొత్తాన్ని మంజూరుచేసింది.

జాన్సన్ కోరిన 480 కోట్ల డాలర్లు కాక ఒకబిలియన్ ఫిలిప్పైన్స్‌లో పౌనిక ప్రాజెక్టులకోసం 4 కోట్ల 97 లక్షల డాలర్లు అదికంగా చేరాయించడం జరిగింది బిల్లుకు ఇకసభ ఆమోదం లభించడం మిగిలివుంది.

ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్ వియత్నామ్ విషయమై జాన్సన్‌కు లేఖ

శ్రీమతి ఇందిర త్వరలో నే వైరో వెళ్ళే సూచన

కైరో, ఫిబ్రవరి 18 (రాయిటర్)

భారతప్రధాని శ్రీమతి ఇందిర అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ప్రభావమైన వివయాలపై చర్చలు జరపడానికి త్వరలోనే కైరో రావాలనుకుంటున్నారని కైరో అధికార వార్తాపత్రిక అల్ అహ్రామ్ సంపాదకుడు నేడు చెప్పారు.

సమైక్య అరబ్ రిపబ్లిక్‌ను సందర్శించాలని అధ్యక్షుడు నాసర్ శ్రీమతి ఇందిరను ఆహ్వానించారు. వీమె త్వరలో వాషింగ్టన్‌కు వెళ్ళేముందు గానీ తిరుగు ప్రయాణంలోనే గానీ, కైరో లో ఆగాలని అనుకుంటున్నారని మహమ్మద్ హసనైన్ హైకాల్ తను వారంవారం రాసే వ్యాసంలో పేర్కొన్నారు. ఇటీవల శ్రీమతి ఇందిరతో తాను జరిపిన గోష్ఠిని గురించి వివరిస్తూ వియత్నామ్‌తోపాటు అనేక ప్రపంచసమస్యలపై తాము సంభాషణలు జరిపామనుకు, అయన రాశారు. ఈ సంభాషణల వివరాలు ఆయన వెల్లడి చేయలేదు.

అరబ్, భారతదేశాల సంబంధాలు కొత్తగా దెబ్బ తిన్నాయని హైకాల్ రాశారు.

ఇటీవల పాకిస్తాన్‌తో వచ్చిన సరిహద్దు సంఘర్షణలోనూ, చైనా ఘర్షణలోనూ మేము భారత దేశాన్ని తగినంతగా సమర్థించలేదని కొందరు భారతీయులు భావిస్తున్నారు. అయితే తీవ్రతలను సడలించడానికి మేమెంతో గట్టి కృషి చేశామని నేను వివరించాను అని ఆయన రాశారు.

కొన్ని అరబ్ దేశాలుఅవలంబిస్తున్న వైఖరివల్ల ఇటువంటి భావంపర్యవసానం అయిందని ఇస్లామిక్ సంఘటన పర్యాటక వేయాలనే ప్రయత్నంవల్ల కొందరు అమమాన పడవచ్చునని శ్రీమతి ఇందిర పేర్కొన్నారని ఆయన వ్రాశారు.

ఇదొక పాతకథ అని ఇటువంటి సంఘటన పర్యవసానాలకి నీలులేదనీ తాను శ్రీమతి ఇందిరకు చెప్పానని ఆయన రాశారు.

భారత చైనా తగాదాగురించి శ్రీమతి ఇందిరమాట్లాడుతూ, చైనాను పిలిచి వియటానికి జరుగుతున్న ప్రయత్నాలు భంగం చేయడంలో మొట్టమొదటిది భారతదేశమే అయినప్పటికీ, చైనా అది సమస్యే ఎక్కువ అవలంబించిన వైఖరి మాకు తీవ్రవిభ్రాంతిని కలిగించిందని చెప్పారని ఆయన తెలియజేశారు.

యుద్ధ నష్టాన్ని పెల్లడించడానికి నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 (పి.టి.ఐ)

ఇటీవల పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినప్పుడు మన దేశానికి వాటిల్లిన ఆర్థిక నష్టాన్ని అంచనా వేయడం సాధ్యం కాదని ఆర్థికమంత్రి శ్రీ సచిన్ చౌదరి నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానమిచ్చారు. ఒక వేళ నష్టాన్ని అంచనావేసి చెప్పడం సాధ్యం అయినప్పటికీ ప్రజా శ్రేయస్సు దృష్ట్యా చెప్పడం మంచిదికాదని శ్రీ చౌదరి అన్నారు.

అమెరికా ఉపాధ్యక్షుని కాన్ బెరా ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ ఇక్కడ కాండ. రోజుల పర్యటనను ముగించుకొని నిన్న రాత్రి కాన్ బెరాకుబయలుదేరారు.

Printed by K. R. Partabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 16, Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal M.B.E. Editor: Gora Sastry.

కాశ్మీర్ సమస్య ఏమిటో జర్మనీవారికి ఏమీ తెలియదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

జర్మనీ ప్రజలకు కాశ్మీర్ సమస్య గురించి ఏమీ తెలియదని అందుకే వారు కాశ్మీర్ గురించి వాదం అభ్యాయం గురించి చెప్పగల ప్రతిభలేదని పశ్చిమ జర్మనీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ ఇ. ఎఫ్ నిన్న యు.ఎన్.ఐ విలేకరితో అన్నారు.

కాశ్మీర్ సమస్య మాకంతా అయోమయంగా ఉన్నదని ఆయన అన్నారు.

వియత్నామ్ సమస్యపట్ల ఆసియా దేశాల వైఖరిని తెలుసుకోవానికి డాక్టర్ ఎఫ్లర్ మరో సభ్యుడు బేర్ ఖాన్ కలిసి ఆసియా దేశాలలో పర్యటిస్తున్నారు

అత్యవసర పరిస్థితిని రద్దుచేయించాలని ప్రధానికి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు ఎన్ ఐ)

అత్యవసర పరిస్థితిని రద్దుచేయించాలని కోరుతూ సుప్రీం కోర్టులోని నలుగురు న్యాయవాదులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక లేఖ వ్రాసారు. ఈ నలుగురు న్యాయవాదుల పేర్లు యివి: శ్రీ డి. పి. సింగ్ శ్రీ యం. కె. రామమూర్తి శ్రీ ఆర్. కె. గార్గ్ శ్రీ ఎస్. సి. అగర్వాల్ వీరు తమలేఖలో అత్యవసర పరిస్థితి కొనసాగింపు విషయంలో ప్రముఖ న్యాయశాస్త్రవేత్తలు వెల్లడించిన అభిప్రాయాలను ప్రధాని దృష్టికితెస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్ర గడ్కర్ తిర్పును మాజీ అటార్నీ జనరల్ శ్రీ యం. సి. సెతల్వాడ్ వెల్లడించిన అభిప్రాయాన్ని వ్రస్తావించారు.

అత్యవసర పరిస్థితిని కొనసాగించడాన్ని సమర్థిస్తూ పార్లమెంటులో హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ తెలిపిన సమాధానాన్ని వారు పేర్కొంటూ నిరవధికంగా అత్యవసర పరిస్థితిని కొనసాగిస్తే రాజ్యాంగరీత్యా పౌరులకు సంక్రమించిన హక్కులకు భంగం వాటిల్లగలదన్న అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు న్యాయవాదులు వెల్లడించారు.

ఈ సందర్భంలో ప్రధాని జోక్యం కొరకు తాము ఎదురుచూస్తున్నట్టు వారు లేఖలో తెలియచేశారు.

బెంగాల్‌లో ఆహారం కోసంప్రదర్శనలుజరిపిన విద్యార్థులపై కాల్పులు

కలకత్తా, ఫిబ్రవరి 18 యుఎన్ ఐ

బాసిర్‌హాట్ విద్యార్థులు జరిపిన ఆహార ప్రదర్శనపై పోలీసులు లాఠీ ఛార్జి, కాల్పులు జరిపిన ఫలితంగా పశ్చిమబెంగాల్ అంతటా అల్లర్లు పోలీసు స్టేషన్ల పై దాడులు చెలరేగాయి.

స్వరూప్ నగర్‌లో నేడు ఉదయం పోలీసులు ఒక గుంపును చెదరగొట్టడానికి కాల్పులు జరుపవలసివచ్చింది. ఈ సంఘటనలో నలుగురు పోలీసులు ఒక వ్యక్తి గాయపడ్డారు

ఈ సంఘటలో ఒక విద్యార్థి మరణించాడని. మరొక విద్యార్థి గాయపడ్డాడని ఆనంద్‌బజార్ పత్రికా పార్టీ వాయకుడు శ్రీ సోమనాథ్‌లాహిరీ అన్నారు.

సచివాలయంముందు నిరశన దీక్షకు రాజారాం సంకల్పం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఫిబ్రవరి 18

నిజామాబాదు జిల్లాలోని బీడీఫ్యాక్టరీల కార్మికులు ఈ నెల 28వ తేదీనుండి సమ్మెచేయనున్నట్లుమ్నూ. బీడీ పరిశ్రమలోపనిచేయు కార్మికులకు కనీస వేతనాలు యివ్వాలనికోరుతూ తాను అదేరోజునుండి హైదరాబాదులోని సచివాలయంఎదుట నిరాహారదీక్ష ప్రారంభిస్తున్నట్లుమ్నూ నిజామాబాదు బీడీ మజ్దూర్ సంఘ అధ్యక్షుడుశాసనసభ్యుడు శ్రీ జి. రాజారాం వెల్లడించారు.

ఆకాశవాణి

ఆదివారం 20-2-1966

హైదరాబాద్-ఎ

406.4 మీ 740 కిలోసై

ఉ 6-30 వందేమాతరం కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: (విజయవాడ నుండి కిలే) 6-55 మూకపంచశతి 7.00 తెలుగులో వార్తలు 7-15 లలిత సంగీతం 7-30 అమరవాణి (విజయవాడ నుండి కిలే) 7-45 అంబాదాస్ అప్టే ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంకీర్తన 8-30 మరాటీ శ్రోతలకు 9-00 వాతావరణ సూచన 9-01 బచ్చోంకేలియే 9-30 కన్నడ శ్రోతలకు 10 00 పర్యం 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రగీతాలు 1-00 రంగవల్లి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 ప్రాదేశిక సంగీతం 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవిహారం 3-00 కొండవీడు నాటకరచన: ఆర్. సుబ్రహ్మణ్యం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రముఖాంశం 6-30 వ్యవసాయిక విషయాలు 7.00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు. 7-30 సమస్యాపూరణం (విజయవాడ నుండి కిలే) 7-45 మరుగువడరాని మాటల్యాలు, మన ప్రాచీన కళలు ప్రసంగం 7-55 విరామ సంగీతం 8-15 ఈమానవుపాట 8-20 నగరవాణి 8-30 హైదరాబాద్ వలె 8-45 పరిచయ పత్రం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ప్రసంగం (ఉర్దూ) 9-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 9-45 రూపకం 10-15 అంబాదాస్ అప్టే ఖయాల్ 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ సూచన. రేపటి కార్యక్రమం. అనగనగనగ. వి॥ సా॥ సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

888.3 మీ 900 కిలోసై

విశాఖపట్నం

822.6 మీ (980 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 9-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

30.12 మీ 4990 కిలోసై

8-00 హైదరాబాదు ఎ వలె 8-30 సంగీతామృతం 9-30 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

12-30 హైదరాబాద్ ఎవలె 2-10 గానమధ 2-20 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 8-30 చిత్రసీమ 8-45 హైదరాబాద్ ఎవలె 9-30 కర్ణాటక సంగీత కచేరీ (విజయవాడ నుండి కిలే) 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన, రేపటి కార్యక్రమ అనగనగనగ. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, శుభోదయం. ప్రసార నిశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: మైసూర్ వాసుదేవాచార్య కృతులు 6-55 మూకపంచశతి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంతీయ 7-30 అమరవాణి 7-45 సుబ్బరాయశర్మ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బొమ్మరిల్లు 9-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 ఎమ్ కామేశ్వరరావు: వయోలిన్ 1-00 రంగపల్లి (హైదరాబాద్ నుండి కిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

8-00 కొండవీడు నాటక (హైదరాబాద్ నుండి కిలే) 4-00 ప్రసార సమాప్తి

సా॥ 6-30 స్థానిక ప్రకటనలు 6-45 లక్ష్యసిద్ధి విజయము రూపకం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రముఖాంశం 6-30 వ్యవసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి కిలే) 6-50 ప్రకటనలు, వాతావరణ వివరాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాదునుండి కిలే) 7-25 ముఖ్యప్రకటనలు విరామ సంగీతం 7-30 నరసవినోదిని సమస్యాపూరణం 8-00 ఏమ్, కామేశ్వరరావు: వయోలిన్ 8-30 చిత్ర సీమ ఫిల్మ్ సంగీత 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-30 నాళం వనభాగు ప్ర 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి. అనగనగనగ.

ఐదేళ్ళలో రెండు వరకట్న నిషేధ ఉల్లంఘన కేసులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు. ఎన్. ఐ)

వరకట్న నిషేధచట్టాన్ని ఉల్లంఘించినట్టు 1961 నుండి ఇంతవరకు రెండే రెండు కేసులు వచ్చాయి. దీనిలో ఒకటి ఉత్తర ప్రదేశ్‌లో, రెండవది ఆంధ్రప్రదేశ్‌లో జరిగినవి.

ఉత్తరప్రదేశ్‌లో నిందితులు ఇద్దరికి చెరి 500 రూపాయల జరిమానా విధించగా ఆంధ్రప్రదేశ్‌లో నిందితుడు నేరం చేయలేదని వదిలేశారు.

రష్యావిమానం కూలి 48 మంది మృతి

మాస్కో, ఫిబ్రవరి 18 (ఎ పి)

నిన్న ఆఫ్రికాకు బయలుదేరిన సోవియట్ (ఎయిర్ లైనర్) విమానం కూలి దానిలో ప్రయాణిస్తున్న 70 మంది ప్రయాణికులలో 48 మంది మృతిచెందినట్లు సోవియట్ అధికార వర్గాలవారు వెల్లడించారు. ఈ విమానంలో సోవియట్ వాణిజ్య ప్రతినిధివర్గం సభ్యులు ఆఫ్రికన్‌లు వున్నట్లుకూడ అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

పాకిస్తాన్ ప్రతిపక్ష నాయకుల అరెస్టు

రావల్పిండి, ఫిబ్రవరి 18 ఏ. పి

పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న రెండు ప్రధాన ప్రతిపక్షాలకు చెందిన అయిదుగురు నాయకులను అరెస్టు చేసింది.

పాకిస్తాన్ రక్షణ నిబంధనల క్రింద ఈ అరెస్టులు జరిగాయి. అరెస్టుఅయిన వారిలో అవామీలీగ్ అధ్యక్షుడు ముస్లిం లీగ్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి కూడా ఉన్నారు.

ఈ నాయకులు తాష్కెంట్ ఒప్పందానికి వ్యతిరేకంగా జనవరి మాసంలో చేసిన ఉద్యమానికి నాయకత్వం వహించారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుసేన్ బొంబాయి రాక

బొంబాయి ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నేడిక్కడికి ప్రత్యేకవిమానంలో వచ్చారు. ఆయన ఇక్కడ రెండు రోజులుంటారు.

ఉపరాష్ట్రపతికి శాంతాక్రజ్ విమానాశ్రయంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ డి.ఆర్. ప్రభాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వాగతం చెప్పారు.

గవర్నర్ డాక్టర్ పి.వి. చెరియన్ అనారోగ్యంగా ఉండడంవల్ల విమానాశ్రయానికి రాలేక పోయారు. గవర్నర్ సతీమణి శ్రీమతి శారా చెరియన్, ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి వత్సలా బాయి నాయక్ ప్రభృతులు ఉపరాష్ట్రపతికి స్వాగతమివ్వడానికి విమానాశ్రయానికి వచ్చారు.

సేనల ఉపసంహరణ కాశ్మీర్‌పై మన హక్కుకు భంగంకాదు

కేంద్ర న్యాయశాఖ మంత్రి పాతక్ వివరణ

అలహాబాద్, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

తాష్కెంట్ ఒప్పందాన్ని అమలు రించి, హాజీపీర్ కనుమ, కార్గిల్ ప్రాంతాలనుండి భారతదళాలను ఉపసంహరించడంవల్ల, కాశ్మీర్ విషయంలో ఇండియా అధికార ప్రతిపత్తి ఏ మాత్రమూ మార్పుచెందలేదని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్. పాతక్ నేడిక్కడ చెప్పారు.

అలహాబాద్ నగర కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ పాతక్ ప్రసంగిస్తూ, హాజీపీర్ కనుమ, కార్గిల్ ప్రాంతాలనుండి దళాల ఉపసంహరణకు అంగీకరించినందువల్ల, కాశ్మీర్ విషయంలో ఇండియా చట్టబద్ధమైన అధికార ప్రతిపత్తిలో మార్పు వచ్చినట్టు కొన్ని వర్గాలవారు చెబుతున్నారనీ, ఈ విధంగా చెప్పడం తాష్కెంట్ ఒప్పందానికి వ్యతిరేకమేనని అన్నారు. మన భూభాగంలో ఒక్క అంగుళం భూమినికూడా పాకిస్తాన్‌కు వదులుకోవడానికి అంగీకరించినట్టు తాష్కెంట్ ఒప్పందంలో ఎక్కడాలేదని ఆయన చెప్పారు కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమన్న మన వైఖరి యథాతథంగా ఉన్నదని కేంద్రమంత్రి చెప్పారు.

హజారీబాగ్‌లో క్వారీ కూలి పెక్కుమందిమృతి

హజారీబాగ్, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

హజారీబాగ్ పట్టణంలోని హియారణ్‌గంజ్ ప్రాంతంలో నిన్నమధ్యాహ్నం తల్లమట్టిక్వారీ పైకప్పు కూలిపోగా పలువురు మరణించినట్టు భావిస్తున్నారు.

గుహాలాగఉన్న ఈక్వారీలో నుండి అనుమతిలేకుండా వారు తెల్లమట్టితవ్వుతున్నారని అప్పుడు ఈప్రమాదం జరిగినదని తెలుస్తున్నది.

ఈవార్త తెలిసినవెంటనే ప్రమాదస్థలానికి వెళ్ళిన పి.టి.ఐ విలేకరి గుహముఖంవద్ద ఒకశవంపడి ఉండటం చూశాడు.

మరిముగ్గురిని ఆస్పత్రికి తీసుకువెళ్ళటం కూడా చూశారు.

గుహాముఖం వద్ద వందలాదిమంది హాజరైనారు. కాని ఆప్రదేశమంతా శిథిలమైఉన్నందున సహాయకచర్యలేవీ గైకొనడానికి వీలులేదు. ఆ ప్రాంతమంతటా లెక్కలేనన్ని వెదురుబుట్టలు కొన్ని సగంభాగం మట్టితోకప్పుకొనిపోయి మరికొన్ని విరిగిపోయి చిందరవందరగా పడిఉన్నాయి.

ప్రమాదస్థలానికి వెళ్ళిన పోలీసులు సహాయకచర్యలు ప్రారంభించారు. కాని క్వారీలోనుండి నీరుబయటకురావారంభించినందున నిలిపి వేయవలసి వచ్చినది.

గ్రామస్థులు తమకొని పోయినట్టు తెలుస్తున్న మూడు మృతదేహాల కోసం కూడా పోలీసులు వెతుకుతున్నారు.

కరీంనగర్ డివిజన్‌లో ఆర్.టి.సి. బస్సుడిపోలో సిబ్బంది నిరశన దీక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఫిబ్రవరి 18

నిజామాబాదు ఆర్. టి. సి. బస్ డిపో డిప్యూటీ కన్వీనర్ శ్రీ ఎ హెచ్ ఖాన్, సిబ్బంది పనివేళలనుసవరించిరోజుకు 8 గంటలకాలం సరిమితి నిర్ణయించకోరుతూ డిపో గేటువద్ద నిరాహారదీక్షను ప్రారంభించారు. రెండు రోజులు గడచిన మీదట డిపో మేనేజరు తోక్యంపై ఆయన ఉపవాసదీక్షనువిరమించారు

కరీంనగర్ డివిజన్‌లోని అన్ని ఆర్. టి. సి. బస్సుల డిపోలలో నిరశనదీక్ష కొనసాగుతున్నట్టు తెలుస్తున్నది.

కేరళ సచివాలయం వద్ద ఐదుగురు వలంటీర్ల అరెస్టు

ట్రివేంద్రం, ఫిబ్రవరి 18 యు.ఎన్ ఐ)

ప్రతివిశాల సమర సమితి వలంటీర్లు ఐదుగురు నేటి ఉదయం ఇక్కడి సచివాలయం ముందు పికెటింగ్ జరిపి అరెస్టయినారు.

గత 12 రోజులుగా ఈ సమితి తీవ్రతరమైన ఆహారోద్యమం కొనసాగిస్తోంది. పరిస్థితిని సమీక్షించడానికి సమితి కార్యాచరణ సమితి నేటి మధ్యాహ్నం సమావేశం జాలోకోందని సమితివారాల ద్వారా తెలియవచ్చింది.

నేటి మధ్యాహ్నం ఇక్కడికి రామన్న గవర్నర్‌ను కలుసుకోవాలని కూడా వీరు ప్రయత్నిస్తున్నారు.

కార్మిక నాయకులకు రైల్వే సౌకర్యాలపై రాజ్య సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

రైల్వే కార్మిక నాయకులకు ఎయిర్ కండిషన్ ప్రయాణ సౌకర్యాలు రద్దు చేయడం ద్వారా కొత్త ఇబ్బందిని కొని తెచ్చుకోవడం రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు ఇష్టం లేదు.

అయితే వారికిఈసౌకర్యాలు కల్పించడానికి పార్లమెంటు సముఖంగా లేదని మాత్రం ఆయన వారికి తెలుపుతారు.

ఎయిర్ కండిషన్ పెట్టెల్లోప్రయాణం చేసే సౌకర్యం పార్లమెంటు సభ్యులకు కూడా నిరాకరిస్తూ అఖిలభారత రైల్వే ఉద్యోగుల ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్స్ కాంగ్రెస్ నాయకులకు ఉచితంగానే ఈ సౌకర్యం ఎందుకు కల్పిస్తున్నారని నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీపాటిల్ సమాధానించారు.

శ్రీ దేవకీనందన్ ప్రధాన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈకార్మిక నాయకులుకాక ఎయిర్ కండిషన్ పెట్టెల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందుతున్న మరో వ్యక్తి కాకా సాహెబ్ కాలేల్కర్ అని రైల్వే స్టేట్ మంత్రి శ్రీరామ్‌సుభాగ్ సింగ్ చెప్పారు.

కార్మిక నాయకులకు ఈ సౌకర్యం పాక అధికారం ప్రసారం కల్పించలేదు తోందని ఆయన చెప్పారు.

పార్లమెంటు సభ్యులకు ఈ అవకాశాన్ని ఎందుకు నిరాకరిస్తున్నారని లోపోధ్రిక్తులైన సభ్యులు ప్రశ్నించారు.

పార్లమెంటు సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కాలెంకాగారో పాంచిస్తున్నాననీ, అయితే ఈ విషయంలో నిర్ణత కాను కానని శ్రీ పాటిల్ చెప్పారు.

పార్లమెంటు సభ్యుల మొదటి తరగతి ప్రయాణపు ఖర్చులు కూడాకాను ఆర్థిక శాఖనుండి వసూలు చేసుకోవలసి ఉందని ఆయని చెప్పారు.

పార్లమెంటు సభ్యులు ఎయిర్ కండిషన్ సౌకర్యం లేకుండా ప్రయాణం చేయగలిగినప్పుడు కార్మిక నాయకులు మాత్రం చిన్న తరగతిపెట్టెలలోఎందుకు ప్రయాణం చేయలేదని శ్రీ ఎ.బి.వాజ్‌పేయీ ప్రశ్నించారు. ఈ అభాధానికి స్వస్తి చెప్పడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

"ఇప్పుడు ఉద్యోగులతోనే మనకెన్నో ఇబ్బందులున్నాయి. వారి నాయకుల పాసులను రద్దుచేయడం ద్వారా మరో కొత్త ఇబ్బందిని నేను కొనితెచ్చుకోలేను." అని శ్రీ పాటిల్ చెప్పినప్పుడు సభలో గొల్లున నవ్వులు వినిపించాయి.

సభ అభిప్రాయాలను వారికి తెలియజేస్తానని ఆయన చెప్పారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల నిరాహార దీక్ష విరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18

హైదరాబాద్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ వద్ద, ఇతర డివిజనల్ కార్యాలయాలవద్ద ఈనెల 14వ తేదీనుండి ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఉద్యోగులు బుధవారం సాయంత్రం నిరాహారదీక్షను విరమించారు. ఎ పి టి యు సచివాలయ కార్యదర్శి శ్రీ ఎస్ సత్యనారాయణ అచ్చిన పాలు త్రాగి వారు తమ దీక్ష విరమించారు.

రోడ్డు రవాణాసంస్థ సిబ్బంది సంఘం అధ్యక్షులు శ్రీ మక్దూమ్‌మొహియుద్దీన్ ముఖ్యకార్యదర్శి, కాచిగూడలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసుల వద్ద ఆర్. టి. సి. సిబ్బంది నుద్దేశించి ప్రసంగిస్తూ, రోడ్డు రవాణాసంస్థ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని గర్హించారు.

రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ కొప్పోలు విశ్వనాథం శ్రీ బావిలాల సోహన్‌లాల్, శ్రీ కృష్ణయ్య ప్రభృతులు ప్రవేశపెట్టిన బాయిదా తీర్మానాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, సిబ్బంది కోర్కెలేమిటో తనకు తెలియచేసి రవాణా మంత్రి శివ్వడంపట్ల విచారం ప్రకటించారు

ముఖ్యమంత్రి, కార్మిక రవాణా శాఖల మంత్రి, ఇద్దరికీ కూడా కార్మికుల కోర్కెలేమిటో తెలుసునని ఆయన అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల న్యాయసమ్మతమైన కోర్కెలను అంగీకరించేటంతవరకు అందోళన కొనసాగగలదని ఆయన చెప్పారు. ఎన్. జి. వోల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు మాట్లాడుతూ ఆర్. టి. సి. ఉద్యోగులకు తమ సంఘం సహకారం అందించగలదని హామీ ఇచ్చారు.

పశుపతినాథ్ దేవాలయంలో శివరాత్రి పూజలు

కాట్మండూ, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

మహాశివరాత్రి సందర్భంగా అనేక వేల మంది హిందూ యాత్రికులు నేడు నిష్ఠమతి నదిలో స్నానంచేసి పశుపతినాథ్ దేవాలయంలోప్రార్థనలుచేశారు.

నేపాల్ సరిహద్దులో గల రాష్ట్రాల నుండి కూడా అనేకమంది భారతీయులు పశుపతినాథ్‌కు తొలివందనానికై అక్కడకు వెళ్ళారు.

గత సంవత్సరంకంటే ఈయేడాది బోకు ధరలు 6 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 యు ఎన్ ఐ

గత సంవత్సరం జనవరి నెలలో ధరలు పెరిగాయి కాని ఈ సంవత్సరం నిలకడగా ఉన్నాయని టోకుధరలపై ప్రభుత్వం విడుదలచేసిన ఒక నివేదిక తెలుపుతున్నది.

1965 డిసెంబరు ఉమ్మడి ధరల సూచీ 169.6 ఉన్నదల్లా 66 జనవరి వరకు 169 వచ్చినది. లోగడ అనేక సంవత్సరాలలో జనవరి మాసంలో ధరలు పెరిగాయి,

గత డిసెంబరులో ధాన్యాల ధరలు పెరిగాయి కాని పప్పుల ధరలు మాత్రం తగ్గాయి. పళ్లు కూరగాయలు, చక్కెర వంటమానాల ధరలు కూడా తగ్గాయి. పరిశీలనగా మొత్తం మీద ధరల సూచీ డిసెంబరులో 173-2ఉన్నదల్లా జనవరిలో 171.9కి తగ్గింది.

పారిశ్రామిక ముడి వస్తువుల ధరలు తగ్గాయి. కాని ఇంధనం విద్యుచ్ఛక్తి కంటెనమూనెలు ప్రియమైతోవడం వల్ల సూచీ. 151-6 నుండి 152-5కు పెరిగింది.

గత సంవత్సరం జనవరి నెలలో ఉన్న ధరలను ఈ సంవత్సరం జనవరి నెలలో ఉన్న ధరలతో పోల్చిచూస్తే 6 శాతం పెరుగుదల ఉంది.

కోనేరు వీధిలోని హనుమాన్ గుడిలో బాలిషా ఫలకాల ప్రతిష్ఠ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఫిబ్రవరి 18

కోనేరు వీధిలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో శ్రీ హనుమాన్ బాలిషా చెక్కిన శిలా ఫలకాలను శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామీజీ ప్రతిష్ఠించారు. ఈ ఆలయం శ్రీ వెంకటేశ్వరాలయానికి ఆనుకొని వున్నది.

ఈ సందర్భంలో స్వామీజీ ప్రసంగిస్తూ బాలిషా ప్రాముఖ్యాన్ని ప్రస్తావించి భక్తితులసీ దాస్ తన రామాయణ కావ్యంలోనే సుందర కాండలో దీనిని పాకల్యంగా వివరించారన్నారు. సుందర కాండ పారాయణవల్ల కలిగే ప్రయోజనాలను ఆయన పేర్కొన్నారు. మోక్ష పాదనకు భజనలు నామ సంకీర్తనాదులను నిర్వహించవలసిందని అవధూతేంద్ర స్వాములవారు విజ్ఞప్తి చేసారు. తరువాత ఆయన సంకీర్తన నిర్వహించారు. వర్తక ప్రముఖులు శ్రీ తలుకుంట రమణయ్య శ్రీ హనుమాన్ బాలిషా చెక్కిన శిలాఫలకాలను విశాఖం యిచ్చారు.

సవరణ

21-7-1965వతేదీ "ఆంధ్రభూమి"లో 5వ పేజీ 6వ కాలములో ప్రకటించబడిన వివిధ విశేష ఇండస్ట్రియల్ అసోసియేషన్ల ప్రకటనలో మొదటి పేరా 2వ లైను "లిమిటెడ